

పీఏసీఎస్‌లకు పాలకవర్గాలు ఎప్పుడు!?

త్రీమెన్ కమిటీలతో భర్తీ చేసేందుకు కూటమి ప్రభుత్వం కసరత్తు

మార్చి 8 వరకు పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్

- మార్చిలో ఆర్థిక సంవత్సరం ముగింపుతో పాలకవర్గాల నియామకానికి అడ్డంకి
- పీఏసీఎస్‌లకు ఎన్నికలు నిర్వహించి పాలకవర్గాలు ఏర్పాటు చేయాలని రైతుల డిమాండ్

జిల్లాలోని 425 ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాలు(పీఏసీఎస్), కేంద్ర సహకార బ్యాంక్(కేడీసీసీబీ) పాలకవర్గం ఏర్పాటుపై ఉత్కంఠ నెలకొంది. ఇప్పటికే పీఏసీఎస్‌లలో త్రీమెన్ కమిటీలను ఏర్పాటు చేసేందుకు శాసన సభ్యులు, మంత్రుల సిఫార్సులతో లేఖలు సిద్ధమయ్యాయి. ఆయా మండలాల్లోని పీఏసీఎస్‌లను బట్టి టీడీపీకి 70 శాతం, జనసేనకు 30 శాతం కట్టబెట్టేందుకు ఒప్పందం చేసుకున్నట్లు తెలిసింది. తుది జాబితాలు వెలువడటమే మిగిలింది. పీఏసీఎస్‌లకు, కేడీసీసీబీకి నామినేటెడ్ పద్ధతిన కాకుండా ఎన్నికలు నిర్వహిస్తే పరిపాలన గాడితప్పకుండా ఉంటుందనే సూచన రైతుల నుంచి వినిపిస్తోంది. ఈ నేపథ్యంలో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్, ఆర్థిక సంవత్సరం ముగింపు అడ్డంకిగా మారాయి.

ఆంధ్రజ్యోతి-మచిలీపట్నం : జిల్లాలోని 425 పీఏసీఎస్‌ల పాలకవర్గాల పదవీకాలం 2018లో ముగిసింది. అప్పట్లో ఆరు నెలలపాటు పాలకవర్గాలను పొడిగించారు. ఆ తర్వాత ప్రత్యేక అధికారుల పాలన కొనసాగింది. 2019లో వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినా పీఏసీఎస్‌ల పాలకవర్గాలకు ఎన్నికలు నిర్వహించకుండా త్రీమెన్ కమిటీలను ఏర్పాటు చేసి నెట్టుకొచ్చింది. కేడీసీసీబీకి నామినేటెడ్ పద్ధతిన చైర్‌పర్సన్‌లను, సభ్యులను వైసీపీకి చెందిన నాయకులను నియమించారు. సహకార వ్యవస్థపై కనీస అవగాహనలేని వారిని పీఏసీఎస్‌లలో నామినేటెడ్ పద్ధతిన త్రీమెన్ కమిటీల పేరుతో ఒక చైర్‌పర్సన్, ఇద్దరు డైరెక్టర్లను నియమించడంతో సహకార వ్యవస్థ పరిపాలనపరంగా కొంతమేర గాడితప్పింది. త్రీమెన్ కమిటీలోని చైర్‌పర్సన్ మినహా, మిగిలిన ఇద్దరు సభ్యులు బాధ్యతలు తీసుకున్న కొద్దిరోజులు పరిపాలనాపరమైన అంశాలలో జోక్యం చేసుకుని అనంతరం అంతగా పట్టించుకోకపోవడంతో చైర్‌పర్సన్ ఇష్టానుసారంగా నిర్ణయాలు తీసుకున్న దాఖలాలు అనేకం ఉన్నాయి. త్రీమెన్ కమిటీ నిర్ణయాలను కాదని తాము చేసేది ఏమీలేకపోవడంతో పీఏసీఎస్‌లలో పరిపాలన చాలామటుకు గాడితప్పిందని పీఏసీఎస్‌లలో పనిచేసే ఈవోలు, సిబ్బంది చెబుతున్నారు. ప్రస్తుతం పీఏసీఎస్‌లు ప్రత్యేక అధికారుల పర్యవేక్షణలో కొనసాగుతున్నాయి.

కేడీసీసీ పాలకవర్గం నామినేషన్ పద్ధతిలోనే..

కేడీసీసీబీ చైర్మన్ పదవి జెడ్పీచైర్మన్ పదవి వలే అత్యంత ప్రతిష్టాత్మకమైనది. రైతుల సమస్యలపై అవగాహన ఉన్న నాయకులు కేడీసీసీబీ చైర్మన్లుగా ఇప్పటివరకు నియమితులవుతూ వచ్చారు. గత ఏడేళ్లుగా కేడీసీసీబీ పాలకవర్గం ఎన్నికలు నిర్వహించకుండా జాప్యం చేశారు. 2018 జనవరి నాటికి కేడీసీసీబీ పాలకవర్గం పదవీకాలం పూర్తయింది. అప్పట్లో ఆరు నెలల పాటు ఈ పాలకవర్గాన్ని పొడిగించారు. ఆ తర్వాత సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ప్రత్యేక అధికారుల పాలనలోకి కేడీసీసీబీ వెళ్లింది. 2019లో వైసీపీ అధికారంలోకి రావడంతో కేడీసీసీబీ ఎన్నికలు నిర్వహిస్తారని రైతులంతా ఆశించారు. కానీ నామినేషన్ పద్ధతిన వైసీపీ ప్రభుత్వం ప్రతి ఆరు నెలలకు పాలకవర్గాలను నియమిస్తూ వచ్చింది. వైసీపీ అధికారంలోకి వచ్చాక గన్నవరానికి చెందినప్రస్తుత గన్నవరం ఎమ్మెల్యేగా ఉన్న యార్లగడ్డ వెంకట్రావును కేడీసీసీబీ చైర్మన్‌గా నియమించారు. ఏడాది మిగతా 6లో..

ఎన్నికలపైనే రైతుల ఆశలు

రాష్ట్రంలోనే అత్యధిక పీఏసీఎస్‌లు 425 ఉమ్మడి కృష్ణాజిల్లాలో ఉన్నాయి.. వీటికి ఎన్నికలు నిర్వహిస్తే పాలకవర్గంలో 12 మంది డైరెక్టర్లను ఎన్నుకుంటారు. వీరిలో ఒకరు పీఏసీఎస్ అధ్యక్షుడిగా ఎన్నికవుతారు. వీరితోపాటు మరో కో-ఆప్షన్ సభ్యుడిని ఎన్నుకుని మొత్తం 13 మందితో పీఏసీఎస్‌లో పాలనా వ్యవహారాలపై సమావేశాలు నిర్వహించి సముచిత నిర్ణయాలు తీసుకుంటారు. అలాంటిది ఈ 13 మంది సభ్యుల స్థానంలో త్రీమెన్ కమిటీలను ఏర్పాటు చేస్తే ఎలా అని రైతులు ప్రశ్నిస్తున్నారు. త్రీమెన్ కమిటీ తీసుకున్న నిర్ణయాలు నిబంధనలకు విరుద్ధంగా ఉన్నా పీఏసీఎస్‌లలో పనిచేసే అధికారులు, సిబ్బంది అభ్యంతరం చెప్పేందుకు అవకాశం లేని స్థితి ఉంది. కూటమి ప్రభుత్వం పీఏసీఎస్‌లకు త్రీమెన్ కమిటీలను కాకుండా ఎన్నికలు నిర్వహించాలనే డిమాండ్ రైతుల నుంచి వినిపిస్తోంది.



కేడీసీసీబీ కార్యాలయం

అడ్డంకిగా ఎన్నికల కోడ్, ఆర్థిక సంవత్సరం ముగింపు

పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల షెడ్యూలు విడుదల కావడంతో మార్చి 8వ తేదీ వరకు ఎన్నికల కోడ్ అమలులో ఉంటుంది. ఈ సమయంలో పీఏసీఎస్‌లకు ఎన్నికల షెడ్యూలు, నోటిఫికేషన్ జారీ చేయడానికి ఎన్నికల కోడ్ అడ్డంకిగా మారింది. మార్చి నెలాఖరు నాటికి ఆర్థిక సంవత్సరం ముగింపు కారణంగా మార్చి నెలలో పీఏసీఎస్‌లకు త్రీమెన్ కమిటీలను ప్రకటించడం కష్టమేనని సహకార శాఖలోని నిపుణులు, అధికారులు చెబుతున్నారు. దీంతో పాటు పీఏసీఎస్‌లను పూర్తిస్థాయిలో కంప్యూటరీకరణ చేస్తున్నారు. ఈ ప్రక్రియ మార్చి నెలాఖరు నాటికి ముగుస్తుందని, ఆ తర్వాతే పీఏసీఎస్‌ల పాలకవర్గాల నియామకంపై నిర్ణయం తీసుకునే అవకాశం ఉంటుందని సహకారశాఖ అధికారులు అంటున్నారు. ఏప్రిల్‌లో కూటమి ప్రభుత్వం పీఏసీఎస్‌లు, కేడీసీసీబీకి పాలకవర్గాల నియామకం లేదా ఎన్నికల నిర్వహణపై నిర్ణయం తీసుకునే అవకాశం ఉంటుంది.

విజయవాడ టు దుబాయ్!

విమాన సర్వీసు నడిపేందుకు ఎమిరేట్స్ ఎయిర్‌లైన్స్ ఆసక్తి

- సాధ్యాసాధ్యాలపై అధ్యయనం
- ఎయిర్‌పోర్టు అధికారులతో భేటీ
- సర్వే తర్వాతే నిర్ణయం ప్రకటించే అవకాశం
- విజయవాడ నుంచి దుబాయ్‌కు ఉన్న ట్రాఫిక్ వనరులపై సమగ్ర పరిశీలన

బెజవాడ కేంద్రంగా విదేశీయానానికి మరో అడుగు ముందుకు పడింది. విజయవాడ అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి దుబాయ్‌కు విమాన సర్వీసు నడిపేందుకు వీలుగా అరబ్ ఎమిరేట్స్ సంస్థ విజయవాడ విమానాశ్రయంపై అధ్యయనం చేస్తోంది. ఇటీవలే అరబ్ ఎమిరేట్స్ ఎయిర్‌లైన్స్‌కు చెందిన బృందం విజయవాడ వచ్చి విమానాశ్రయం డైరెక్టర్ లక్ష్మీకాంత్‌రెడ్డిని సంప్రదించింది. విజయవాడ నుంచి దుబాయ్‌కు ట్రాఫిక్ ఎలా ఉందన్నదానిపై ఎమిరేట్స్ బృందం సొంతగా సర్వే కూడా నిర్వహిస్తోంది.



(ఆంధ్రజ్యోతి, విజయవాడ): విజయవాడ నుంచి దుబాయ్‌కు విమాన సర్వీసు నడపటానికి ఉన్న అన్ని అవకాశాలపైనా ఎమిరేట్స్ ఎయిర్‌లైన్స్ అధ్యయనం చేస్తోంది. విమానాశ్రయంలోని ప్రస్తుత ఇంటీరియం టెర్మినల్ బిల్డింగ్‌ను ఎమిరేట్స్ బృందం పరిశీలించింది. ఈ టెర్మినల్‌ను ప్రస్తుతం దేశీయ విమాన సర్వీసులకు ఉపయోగిస్తున్నారు. అంతర్జాతీయ విమాన సర్వీసులకు పాత టెర్మినల్‌ను ఉపయోగిస్తున్న విషయం తెలుసుకుని దానిని కూడా ఈ బృందం పరిశీలించింది. విమానాశ్రయంలో నూతనంగా నిర్మిస్తున్న ఇంటిగ్రేటెడ్ టెర్మినల్ బిల్డింగ్ పనులను గమనించింది. ఈ టెర్మినల్ దేశీయ, అంతర్జాతీయ ప్రయాణికుల అవసరాలకు అనుగుణంగా నిర్మిస్తున్నట్టు ఎయిర్‌పోర్టు అధికారులు ఎమిరేట్స్ బృందం దృష్టికి తీసుకువచ్చారు. ఈ టెర్మినల్ మరో ఆరు నెలల్లో అందుబాటులోకి వస్తుందని చెప్పారు. ఇలాంటి టెర్మినల్స్ నుంచి ఆపరేషన్స్ అనువుగా ఉంటాయని ఎమిరేట్స్ బృందం, విజయవాడ విమానాశ్రయ అధికారులకు చెప్పడం గమనార్హం. విమాన సర్వీసులు నడిపే విషయాన్ని అధికారికంగా ఇంకా ప్రకటించనప్పటికీ, ఆసక్తిని అయితే ఎమిరేట్స్ బృందం అధికారుల దగ్గర వ్యక్తం చేసింది. సర్వే పూర్తయిన తర్వాత మాత్రమే ఎమిరేట్స్ బృందం విజయవాడ - దుబాయి సర్వీసుపై స్పష్టత ఇచ్చే అవకాశం ఉందని తెలుస్తోంది.

డిమాండ్ ఎలా ఉంటుందని ఆరా

విజయవాడ విమానాశ్రయం నుంచి దుబాయ్‌కు విమాన సర్వీసుకు డిమాండ్ ఎలా ఉంటుందన్న దానిపై ఎమిరేట్స్ బృందం సమగ్రంగా అధ్యయనం చేస్తోంది. విజయవాడ విమానాశ్రయాన్ని రాష్ట్రంలో ఏయే ప్రాంతాల వారు ఉపయోగించుకుంటారన్న అంశాన్ని విమానాశ్రయ అధికారులను అడిగి తెలుసుకుంది. ఉమ్మడి కృష్ణా, గుంటూరు, పశ్చిమగోదావరి, ప్రకాశం జిల్లాల ప్రజలతో పాటు తెలంగాణ రాష్ట్రంలోని ఖమ్మం జిల్లా ప్రజలు కూడా విజయవాడ మిగతా 6లో..



తిరునాళ్లకు ముస్తాబవుతున్న వీరమ్మ ఆలయం

8 నుంచి వీరమ్మ తిరునాళ్ల

15 రోజుల పాటు నిర్వహణ » చురుగ్గా జరుగుతున్న ఏర్పాట్లు

- తెలుగు రాష్ట్రాల నుంచి తరలిరానున్న భక్తులు

ఉయ్యూరు, ఫిబ్రవరి 2 (ఆంధ్రజ్యోతి) : ఉయ్యూరులో వీరమ్మ తిరునాళ్ల ఈ నెల 8 నుంచి ప్రారంభం కానున్నాయి. తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రాముఖ్యత సంతరించుకున్న వీరమ్మ తిరునాళ్ల ఏటా భీష్మ ఏకాదశి నాడు ప్రారంభమై 15 రోజులపాటు అత్యంత వైభవంగా జరుగుతాయి. తిరునాళ్లకు రెండు రాష్ట్రాల నుంచి వేలాదిగా భక్తులు తరలివచ్చి అమ్మవారిని దర్శించి మొక్కులు తీర్చుకుంటారు. రావిచెట్టు సెంటర్ సమీపాన మెట్టినింటి నుంచి శనివారం రాత్రి బయలుదేరిన అమ్మవారు వేలాది మంది భక్తుల ఎదురుగండ దీపాలు అందుకుంటూ తిరుగు గండ దీపాల భక్తులు వెంటరాగా ఊరంతా ఊరేగి ఆదివారం సాయంత్రం ప్రధాన సెంటర్ సమీపాన ఉన్న ఊయల స్తంభాల వద్ద ఊయలలూగి ప్రధాన రహదారి పక్కన ఉన్న ఆలయానికి చేరుకుని తిరునాళ్లకు వచ్చే భక్తులకు దర్శనమిస్తారు. పదిహేను రోజులపాటు వైభవంగా జరిగే తిరునాళ్లకు పెద్దయెత్తున భక్తులు తరలిరానున్నారు. ఈ మేరకు అధికారులు, ఆలయ కమిటీ తగు ఏర్పాట్లు చేస్తున్నారు.



పారుపూడి కనక చింతయ్య, వీరమ్మ

దోచుకున్న సొమ్ముతో గోవాలో జల్సాలు

15 ఏళ్లకే చోరీల బాట పట్టిన బత్తుల ప్రభాకర్

- తల్లిదండ్రులకు నివారణలేని రోగం
- అన్నింటిలో 'ఒంటరి'తనం
- ఇంజనీరింగ్ కళాశాలలు, స్కూల్స్, ఆస్పత్రులే టార్గెట్
- పీటీ వారెంట్‌పై తీసుకురానున్న బెజవాడ కాప్స్



బత్తుల ప్రభాకర్(ఫైల్)

(ఆంధ్రజ్యోతి, విజయవాడ): ఇంజనీరింగ్ కళాశాలలను లక్ష్యంగా చేసుకుని చోరీలు చేస్తున్న బత్తుల ప్రభాకర్‌ను సైబరాబాద్ పోలీసులు పట్టుకున్న విషయం తెలిసిందే. అతడిని ప్రిజనర్ ట్రాన్సిట్ వారెంట్‌పై విజయవాడకు తీసుకురావడానికి ఒక బృందం హైదరాబాద్‌కు వెళ్లింది. ప్రభాకర్‌ను విచారిస్తున్న కొద్దీ కొత్తకొత్త విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. పేద కుటుంబంలో జన్మించిన ప్రభాకర్ తల్లిదండ్రుల పరిస్థితిని చూసి వారికి దూరంగా ఉండడం మొదలుపెట్టాడు. ఒంటరి జీవితానికి అలవాటు పడ్డ అతను ఇక్కడ దోచుకున్న సొమ్ముతో గోవాలో జల్సాలు చేసేవాడు.

విద్యార్థులతో స్నేహం

ఎనిమిదో తరగతి వరకు చదువుకున్న ప్రభాకర్ 15 ఏళ్లకు నేరాల బాట పట్టాడు. తొలుత కొంతమంది స్నేహితులతో కలిసి ఇళ్లలో చోరీలు చేశాడు. ఈ నేరాల్లో ప్రభాకర్ దొరక్కపోయినా అతడి స్నేహితులు దొరికిపోయేవారు. దీనితో నేరాలకు వెళ్లినప్పుడు తోడుగా స్నేహితులను తీసుకెళ్లడం మానేశాడు. ఇలా ఇళ్లలో చోరీలు చేసిన ప్రభాకర్ ఏడెనిమిది ఏళ్లుగా విద్యాసంస్థలు, కార్పొరేట్ ఆస్పత్రులను లక్ష్యంగా చేసుకుని నేరాలు చేయడం మొదలుపెట్టాడు. ఇంజనీరింగ్ కళాశాలలు, ప్రైవేటు పాఠశాలలు, కార్పొరేట్ ఆస్పత్రుల్లో చోరీలు చేశాడు. ఎక్కడ చోరీ చేయాలని నిర్ణయించుకున్నాడో అందులో ఉండే వారితో స్నేహం చేస్తాడు. ఇంజనీరింగ్ కళాశాలల్లో అడ్మిషన్ ఎప్పుడు జరుగుతాయి, విద్యార్థులు ఎప్పుడు టర్మ్ ఫీజులు చెల్లిస్తారన్న విషయాలపై ప్రభాకర్‌కు పూర్తి అవగాహన ఉంది. దీని ప్రకారం కళాశాలలను ఎంపిక చేసుకుంటాడు. ముందుగా కళాశాలలోకి ఓ విద్యార్థిగా ప్రవేశిస్తాడు. అందులో విద్యాభ్యాసం చేసే వారిని పరిచయం చేసుకుంటాడు. ప్రిన్సిపాల్ చాంబర్ ఎక్కడు ఉంటుంది, ఫీజులు ఎక్కడ చెల్లిస్తారు, ఎవరెవరు ఫీజులను కట్టించుకుంటారు, విద్యార్థులు చెల్లించిన ఫీజులను ఎక్కడ భద్రంగా ఉంచుతారు అన్న వివరాలను విద్యార్థుల నుంచి రాబడతాడు. ఇందుకోసం విద్యార్థులకు రకరకాల తాయిలాలు ఇస్తాడు. కొంతమందికి డబ్బులు ఇస్తాడు. మరికొంతమందికి ల్యాప్‌టాప్‌లను కొనిస్తాడు. ఈవిధంగా విద్యార్థుల అవసరాలను తీర్చి తనకు కావాల్సిన మొత్తం సమాచారాన్ని తెలుసుకుంటాడు. ఇలా నెల రోజులపాటు కళాశాల్లో రెక్కీ చేస్తాడు. తర్వాత కారులో చోరీకి బయలుదేరతాడు. చోరీకి వెళ్లేటప్పుడు కీప్యాడ్ ఫోన్‌ను మాత్రమే ఉపయోగిస్తాడు. అందులో ఉన్న సిమ్‌ను ఆఫ్ చేస్తాడు. నేరం చేసేటప్పుడు కాంతి కోసం సెల్‌ఫోన్ టార్చ్‌లైట్‌ను ఉపయోగిస్తాడు. విజయవాడ రూరల్ మండలం ఎనికేపాడులోని ఎస్ఆర్కే ఇంజనీరింగ్ కళాశాలలో ఈవిధంగానే చోరీ చేశాడు. కారులో వచ్చి ఇంజనీరింగ్ కళాశాలకు కిలోమీటరు దూరంలో దాన్ని నిలుపుదల చేశాడు. కళాశాలలో రూ.82లక్షలను రెండు బ్యాగుల్లో సర్దుకుని కారులో పెట్టుకున్నాడు. ఎన్నికల సమయంలో పోలీసులు రేయింబవళ్లు వాహనాల తనిఖీలు చేపట్టినా ప్రభాకర్ మాత్రం వారికి చిక్కలేదు. అర్ధరాత్రి నుంచి తెల్లవారుజాము వరకు తనిఖీలు నిర్వహించిన పోలీసులు అలసిపోయి చెక్‌పోస్టుల్లో కూర్చున్న సమయాన్ని చూసుకుని విజయవాడ నుంచి దాటేశాడు. ఇంజనీరింగ్ కళాశాలలతోపాటు కార్పొరేట్ స్కూల్స్, ఆసుపత్రుల్లోను నగదును భారీగా దొంగిలించినట్టు పోలీసు వర్గాలు చెబుతున్నాయి.

గోవాలో విలాసవంతమైన జీవితం

ప్రభాకర్ పలుమార్లు పోలీసులకు చిక్కినప్పటికీ అతడి నుంచి ఏమాత్రం రికవరీ లేదు. దీనికి ప్రధాన కారణం దొంగిలించిన డబ్బులను అతడు ఖర్చు చేయడమేనని పోలీస్ వర్గాలు చెబుతున్నాయి. తెలుగు రాష్ట్రాల్లో చేసిన నేరాల్లో కాజేసిన డబ్బులతో వెంటనే గోవాకు వెళ్లిపోతాడు. అక్కడ అమ్మాయిలతో విలాసవంతంగా గడుపుతాడు. ఖరీదైన మద్యం తాగుతాడు. ఒక్కో మద్యం సీసాకు రూ.5లక్షల వరకు ఖర్చు చేస్తాడు. రెండు, మూడు నెలలకు ఒక అమ్మాయితో సహజీవనం చేస్తాడు. తర్వాత బ్రేకప్ చేసుకుని మరో అమ్మాయి జీవితంలోకి ప్రవేశిస్తాడు. నేరాల్లో కాజేసిన డబ్బులతో ఇవన్నీ చేస్తుంటాడు. ప్రభాకర్ సొంతూరు చిత్తూరు జిల్లా సోమల మండలం ఇరికిపేట. నేరజీవితాన్ని ప్రారంభించినప్పటి నుంచి ఇప్పటి వరకు అతడు ఇంటిముఖం చూడలేదు. ఏడాది కిందట బిహార్ వెళ్లి మూడు నాటు తుపాకులను కొని తెచ్చుకున్నాడు. బీఎండబ్ల్యూ కారులో వాటిని వెంటబెట్టుకుని తిరుగుతున్నాడు. చివరికి హైదరాబాద్‌లోని పబ్‌లో పోలీసులకు దొరికిపోయాడు. ఎస్ఆర్‌కే ఇంజనీరింగ్ కళాశాలలో చేసిన దొంగతనానికి సంబంధించి ప్రభాకర్‌ను పీటీ వారెంట్‌పై విజయవాడకు తీసుకురాబోతున్నారు.





సుబ్రహ్మణ్యేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు ప్రారంభం

- పెండ్లి కుమారుడిగా దర్శనమిచ్చిన స్వామివారు 6లో
- భారీగా తరలివచ్చిన భక్తులు

అట్టహాసంగా ఈత పోటీలు

- వివిధ రాష్ట్రాల నుంచి 600 మంది హాజరు
- ఏడు కేటగిరీల్లో పోటీల నిర్వహణ 6లో



నకిలీ డిగ్రీ సర్టిఫికెట్ల దందా!

కృష్ణా యూనివర్సిటీ డిగ్రీ సర్టిఫికెట్లకు నకిలీ మకిలీ

- యువకులను మధ్యపెట్టి నకిలీ ధ్రువీకరణ పత్రాలు అంటకట్టిన ముఠా
- ఒక్కో సర్టిఫికెట్‌కు రూ.60 వేలు నుంచి రూ.లక్ష వరకు వసూలు 6లో



పెండ్లి కుమారుడు, కుమార్తెగా అలంకరించి స్వామి, అమ్మవార్లకు పూజలు చేస్తున్న అర్చక బృందం

సుబ్రహ్మణ్యేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు ప్రారంభం

మోపిదేవి, ఫిబ్రవరి 2 (ఆంధ్రజ్యోతి): సుబ్రహ్మణ్యేశ్వరస్వామి వార్షిక కల్యాణ బ్రహ్మోత్సవాలు ఆదివారం ఉదయం అత్యంత వైభవంగా ప్రారంభమయ్యాయి. ఉదయం 11 గంటలకు స్వామిని పెండ్లి కుమారుడిని చేశాక ఆలయ ఈవో డి.శ్రీరామ వరప్రసాదరావు ప్రత్యేక పూజలు చేసి బ్రహ్మోత్సవాలను ప్రారంభించారు. ప్రధాన అర్చకుడు బుద్దు పవన్‌కుమార్ శర్మ ఆధ్వర్యంలో అర్చక బృందం స్వామి, అమ్మవార్లకు ప్రత్యేక పూజలు చేసి పెండ్లి కుమారుడిని చేశారు. దేవాదాయశాఖ ఆలయ అనువంశిక ధర్మకర్తలైన చల్లపల్లి రాజా వంశీయుల తరపున ఈవో శ్రీరామవరప్రసాదరావు స్వామి, అమ్మవార్లకు నూతన పట్టువస్త్రాలు సమర్పించారు. అర్చక బృందం నూతన వస్త్రాలతో స్వామి, అమ్మవార్లను విశేషంగా అలంకరించి, వేదమంత్రోచ్ఛరణల నడుమ శాస్త్రోక్తంగా పెండ్లి కుమారుడిని చేశారు. అధిక సంఖ్యలో విచ్చేసిన భక్తులతో ఆలయం కిటకిటలాడింది. ఆదివారం కావడంతో భక్తులు స్వామి దర్శనం కోసం బారులు తీరారు.

148 మందితో 108 సార్లు సూర్య నమస్కారాలు

● ఇంటర్నేషనల్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డులో స్థానం



సూర్య నమస్కారాలు చేస్తున్న కలెక్టర్ డీకే బాలాజీ, యోగా సాధకులు

మచిలీపట్నం టౌన్, ఫిబ్రవరి 2(ఆంధ్రజ్యోతి): ఆంధ్రప్రదేశ్ యోగ సభ ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ కల్యాణ మండపంలో ఆదివారం ఉదయం 148 మంది యోగసాధకులు, ఉపాధ్యాయులు, వ్యాపారులు, ఉద్యోగులు, విద్యార్థులు 108 పర్యాయాలు సూర్య నమస్కారాలు చేశారు. కృష్ణాజిల్లా కలెక్టర్ డీకే బాలాజీ కూడా 108 సార్లు సూర్య నమస్కారాలు చేయడం విశేషం. ఈ కార్యక్రమం ఇంటర్నేషనల్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డులో స్థానం సంపాదించింది. కార్యక్రమంలో యోగ గురువులు ఘంటసాల గురు నాథబాబు, మహాలక్ష్మి, మద్దాల చింతయ్య, ఆర్డీ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఆలిండియా వీవర్స్ ఫెడరేషన్ జాతీయ అధ్యక్షుడు ఆనందప్రసాద్

చేనేత కార్మికుల సత్తా చాటుదాం

గన్నవరం, ఫిబ్రవరి 2(ఆంధ్రజ్యోతి): 'తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాల్లో పది మందికి పైగా చేనేత వర్గ ఎమ్మెల్యేలు ఉంటే, రెండు తెలుగు రాష్ట్రాల్లో కలిపితే ఒక్కరే ఉన్నారు. అదీ ఏపీలోనే, తెలంగాణాలో ఒక్కరూ లేరు. అనైక్యత వల్లే చేనేత కార్మికులు వెనకబడుతున్నారు. సంఘటితంగా ఉంటేనే అభివృద్ధిని సాధిస్తాం. కేంద్రం బడ్జెట్‌లో చేనేతలకు తక్కువ నిధులు కేటాయించింది. అడిగేందుకు కేంద్రంలో చేనేత వర్గానికి చెందిన ఎంపీ, రాజ్యసభ సభ్యులు లేరు. అన్ని రకాలుగా అన్యాయం జరుగుతోంది. ఐక్యతతో ముందుకు వెళదాం. ప్రభుత్వాల కళ్లు తెరిపించేలా ఏప్రిల్ 27న చేనేత ఆత్మ గౌరవ సభను మంగళగిరి ప్రాంతంలో నిర్వహిద్దాం. చేనేతల సత్తా చాటుదాం.' అని వీవర్స్ ఫెడరేషన్, చేనేత వర్గ ప్రముఖులు పిలుపునిచ్చారు. గన్నవరంలోని శ్రీ మల్లికార్జున విద్యాసంస్థల ప్రాంగణంలో ఆదివారం మంగళగిరిలో నిర్వహించబోయే చేనేత బహిరంగసభ సన్నాహక సమావేశం ఆదివారం సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఇనమాల శివరామ్‌ప్రసాద్ అధ్యక్షతన నిర్వహించారు. ఆలిండియా వీవర్స్ ఫెడరేషన్ జాతీయ అధ్యక్షుడు ఆనంద ప్రసాద్, ప్రధాన కార్యదర్శి డాక్టర్ సమదం మహేష్, ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్, మాజీ మంత్రి, ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు, ఆప్కో చైర్‌పర్సన్ డాక్టర్ సత్య హేమలత, మాజీ చైర్మన్ గంజి చిరంజీవి, కాండ్రు శ్రీనివాసరావు, మాజీ ఎమ్మెల్సీ బూదాటి రాధాకృష్ణయ్య మాట్లాడారు. 18 చేనేత కులాలను ఏకంచేసి ఏప్రిల్ 27న చేనేత ఆత్మగౌరవ సభ మంగళగిరి ప్రాంతంలో నిర్వహించాలని తీర్మానించారు.

దుర్గగుడి ఘాట్‌రోడ్డు మొదటి మలుపులో

చెత్తకు మంటలు

● అదుపులోకి తెచ్చిన అగ్నిమాపక సిబ్బంది



మంటలను అదుపులోకి తెస్తున్న అగ్నిమాపక సిబ్బంది

వన్‌టౌన్, ఫిబ్రవరి 2(ఆంధ్రజ్యోతి): దుర్గగుడి ఘాట్‌రోడ్డులో దిగువ నుంచి పైకి వెళుతున్న మార్గంలో మొదటి మలుపు వద్ద ఆదివారం చెత్తకు నిప్పంటుకుని భారీగా మంటలు చెలరేగాయి. మంటలు భారీగా ఎగసి పడుతుండడంతో భక్తులు, ఆ మార్గంలో వెళ్లే వాహనదారులు ఆందోళన చెందారు. మంటలు ఎగసిపడుతున్నాయని అక్కడున్న సెక్యూరిటీ గార్డు దేవస్థానం అధికారుల దృష్టికి తెచ్చాడు. అధికారులు అగ్నిమాపక కేంద్రానికి సమాచారం ఇచ్చారు. ఫైర్ ఇంజిన్‌తో వచ్చిన అగ్నిమాపక సిబ్బంది. మంటలను అదుపులోకి తెచ్చారు. వన్‌టౌన్ సీఐ గురు ప్రకాష్ తన సిబ్బందితో ఘటనా ప్రాంతానికి వచ్చి పరిస్థితిని సమీక్షించారు. మంటలను అదుపులోకి తెచ్చేంత వరకు పర్యవేక్షించారు. అకతాయిలు ఎవరో మంటలు అంటించారని అనుకుంటున్నారు. ఖాళీ ప్రదేశం కావడంతో మంటల వల్ల ఎవరికి ఎటువంటి ప్రమాదం జరగలేదు.

మహిళా ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి

● ఎన్జీవో సంఘం రాష్ట్ర అధ్యక్షుడు శివారెడ్డి

ధర్నాచౌక్, ఫిబ్రవరి 2 (ఆంధ్రజ్యోతి): మహిళా ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి చిత్తశుద్ధితో కృషి చేస్తామని ఏపీ ఎన్జీవో సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కె.శివారెడ్డి పేర్కొన్నారు. గాంధీనగర్‌లోని ఎన్జీవో హోమ్‌లో సంఘం మహిళా ఉద్యోగుల విభాగం కార్యవర్గ సమావేశం ఆదివారం జరిగింది. ఈ సందర్భంగా శివారెడ్డి మాట్లాడుతూ సంఘం మహిళలకు తగిన ప్రాధాన్యత కల్పిస్తామన్నారు. వారు విధులు నిర్వహించే ప్రదేశాల్లో పూర్తి రక్షణ కల్పించేందుకు ప్రభుత్వం తగిన చర్యలు తీసుకునేందుకు కృషి చేస్తామన్నారు. ప్రధాన కార్యదర్శి ఏ.విద్యాసాగర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలను ఉన్నతాధికారులు, మంత్రుల దృష్టికి తీసుకెళ్తామని చెప్పారు. గత ప్రభుత్వంలో ఉద్యోగులు అనుభవించిన మానసిక వేదన, ఆర్థిక ఇబ్బందులను ఒక్కొక్కటిగా అధిగమిస్తున్నామన్నారు. నూతన ప్రభుత్వంలో ఒకటో తేదీన జీతాలు అందుకుంటున్నామని చెప్పారు. మహిళా విభాగం అధ్యక్షురాలు నిర్మల కుమారి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో కన్వీనర్ మాధవి, రాష్ట్ర కార్యదర్శి తులసీరత్నం, ప్రచార విభాగం కార్యదర్శి జానకి, ఆల్ ఇండియా ఉమెన్ సబ్ కమిటీ కన్వీనర్ రాజ్యలక్ష్మి, ఆల్ ఇండియా ఎన్ఈసీ సభ్యురాలు శాంతిశ్రీ తదితరులు పాల్గొన్నారు.

నాక్ లంచాల కేసులో నిందితులకు రిమాండ్

విజయవాడ, ఫిబ్రవరి 2 (ఆంధ్రజ్యోతి) : నాక్ ఏ+++ గుర్తింపు కోసం లంచాలు ఇచ్చిన కేసులో నిందితులకు సీబీఐ కోర్టు రిమాండ్ విధించింది. నాక్ గుర్తింపు పరిశీలనార్థం ఢిల్లీ నుంచి వచ్చిన సభ్యులకు గుంటూరు జిల్లా వడ్డేశ్వరంలోని కేఎల్ యూనివర్సిటీ రూ.34 లక్షలు లంచంగా ఇచ్చిన విషయం తెలిసిందే. ఈ సమాచారంతో సీబీఐ పోలీసులు కేఎల్ యూనివర్సిటీకి చెందిన సారథివర్మ, కోనేరు రాజా, రామకృష్ణ, హనీష్‌తో పాటు నాక్ కమిటీ చైర్మన్ సమరేంద్రనాథ్ సాహాతో కలిపి 10 మందిని అరెస్టు చేశారు. వారిని విజయవాడలోని సీబీఐ న్యాయమూర్తి ముందు ఆదివారం హాజరుపరచగా, 14 రోజుల పాటు రిమాండ్ విధించారు. అనంతరం వారిని హనుమాన్ పేటలోని జిల్లా కారాగారానికి పంపారు.

పీఏసీఎస్‌లకు పాలకవర్గాలు ఎప్పుడు!?

(5వ పేజీ తరువాయి)

పాటు ఆయనను ఆ పదవిలో కొనసాగించి అనంతరం వివిధ కారణాలతో తొలగించారు. అనంతరం స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించిన ఎన్నికల కోడ్ అమలులోకి రావడంతో మళ్లీ ప్రత్యేక అధికారి పాలనలో కేడీసీసీబీ కొనసాగింది. ఆ తర్వాత రెండేళ్ల పాటు జగ్గయ్యపేటకు చెందిన తన్నీరు నాగేశ్వరరావు చైర్మన్‌గా పనిచేశారు. ఆయన తర్వాత పెనమలూరుకు చెందిన తాతినేని పద్మావతి కేడీసీసీబీ చైర్‌పర్సన్‌గా కొనసాగారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో ఆమె ఆ పదవి నుంచి తప్పుకున్నారు.

చినగొల్లపాలెంలో ఉద్రిక్తత

మంత్రి అనుచరులమంటూ వివాదాస్పద భూమిలోకి మచిలీపట్నానికి చెందిన వ్యక్తుల చొరబాటు

● వందల సంఖ్యలో కూలీలతో సరుగుడు తోటలు నరకడానికి యత్నం
● చెట్లను నరకడంపై మూడు రోజులుగా వివాదం
● గ్రామస్థుల ఆందోళన..మంత్రికి వ్యతిరేకంగా నినాదాలు
● భారీగా మోహరించిన పోలీసులు



చినగొల్లపాలెం ప్రజలతో మాట్లాడుతున్న బందరు డీఎస్పీ రాజా, ఆర్డీవో స్వాతి



మంత్రికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తున్న మహిళలు

కృత్తివెన్ను, ఫిబ్రవరి 2 (ఆంధ్రజ్యోతి): చినగొల్లపాలెం దీవిలో కౌలు రైతులు పెంచుకున్న సరుగుడు తోటలను కొందరు దౌర్జన్యంగా నరికివేయడంతో దీవిలో తీవ్ర ఉద్రిక్త వాతావరణం నెలకొంది. దీవిలో సర్వే నెంబరు 213, 217, 572-1లో 53.76 ఎకరాల భూమిని ఎండూరి రవీంద్రమూర్తి అనే రైతు 2011లో చినగొల్లపాలేనికి చెందిన పెద్ది సత్యనారాయణ, చందు సత్యనారాయణ అనే ఇద్దరు రైతులకు లీజుకు ఇచ్చాడు. వారు ఆ భూమిలో సరుగుడు తోటను వేసి, పెంచారు. అవి ఎదిగి కోతకు వచ్చాయి. అయితే ఆ భూమి నాదంటే నాదంటూ కొందరు ప్రైవేటు వ్యక్తుల మధ్య కొంతకాలంగా వివాదం నడుస్తోంది. దీనిపై ఇరు పార్టీలు కోర్టును ఆశ్రయించాయి. కోర్టు ఇంజక్షన్ ఆర్డర్ ఇచ్చింది. దీంతో ఆ భూమిలోని చెట్లను నరికేందుకు కౌలు రైతులకు అవకాశం లేకపోయింది. దీంతో ఆ చెట్లను అలానే ఉంచారు. ఈ పంట, భూమిపై కన్నేసిన కొందరు రాజకీయ నాయకులు, ప్రజాప్రతినిధులు ఒక పార్టీతో ఒప్పందం కుదుర్చుకుని గత ప్రభుత్వంలో భూమిని ఆక్రమించి, చెట్లను తొలగించేందుకు ప్రయత్నించారు. గ్రామస్థులు అడ్డుకోవటంతో వారి ప్రయత్నం బెడిసికొట్టింది. తాజాగా మూడు రోజులుగా మచిలీపట్నానికి చెందిన కొందరు వ్యక్తులు ఓ మంత్రి గారి అనుచరులమంటూ వివాదస్పద భూమిలోకి చొరబడ్డారు. వందల సంఖ్యలో ప్రైవేటు బలగాలతో వచ్చిన కూలీలు భూమిలోని లక్షల రూపాయల విలువైన సరుగుడు తోటలను నరకటం ప్రారంభించారు. దీనిపై స్థానికులకు, ప్రైవేటు వ్యక్తులకు మధ్య మూడు రోజులపాటు చిన్న చిన్న వివాదాలు తలెత్తాయి. సరుగుడు తోట అక్రమ నరికివేతపై ఆంధ్రజ్యోతి ఆదివారం ప్రత్యేక కథనంతో విషయాన్ని వెలుగులోకి తెచ్చింది. దీనిపై పోలీసులు, రెవెన్యూ ఉన్నతాధికారులు స్పందించి విషయంపై ఆరా తీశారు. అయితే అప్పటికే వివాదాలు తారస్థాయికి చేరాయి.

రూ.60 లక్షల విలువైన కలప నరికేశారని ఫిర్యాదు

ఇరు వర్గాలు ఆదివారం ఉదయం వందల సంఖ్యలో భూమి వద్దకు చేరడంతో వివాదం తీవ్ర రూపం దాల్చింది. పక్కా సమాచారంతో బందరు డీఎస్పీ రాజా, సీఐ నాగేంద్రబాబు, ఆర్డీవో స్వాతిలు వందల సంఖ్యలో ప్రత్యేక బలగాలతో సంఘటన స్థలానికి చేరుకున్నారు. సరుగుడు తోటను నరికే కూలీలను గ్రామస్థులు అడ్డుకున్నారు. తరలించే లారీలను ఆపేశారు. మంత్రికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. మంత్రికి పోలీసులు అనుకూలంగా వ్యవహరిస్తున్నారంటూ అసహనం వ్యక్తం చేశారు. అధికారులకు, పోలీసులకు ముడుపులు అందబట్టే వివాదాస్పద, కోర్టు వ్యవహారాల్లో ఉన్న భూమిలో దొంగచాటుగా లక్షల రూపాయల విలువైన చెట్లను నరకటం వారికి సాధ్యమైందంటూ గ్రామస్థులు అధికారుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. పోలీసులు ఇరువర్గాలకు నచ్చజెప్పి, అక్కడ నుంచి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. కౌలు రైతులు పెద్ది సత్యనారాయణ, చందు సత్యనారాయణలు తమ 53.75 ఎకరాల కౌలు భూమిలోకి దౌర్జన్యంగా వచ్చి ఇప్పటికే రూ.60 లక్షల విలువైన 4 ఎకరాల కౌలు భూమిలోని సరుగుడు తోటను నరికిన మచిలీపట్నానికి చెందిన కొందరు వ్యక్తులపై పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. దీనిపై విచారణ జరుగుతున్నట్లు స్థానిక ఎస్సై పైడిబాబు తెలిపారు.

మార్చి 8 వరకు

మీకోసం రద్దు

మచిలీపట్నం, ఫిబ్రవరి 2(ఆంధ్రజ్యోతి): కృష్ణా-గుంటూరు జిల్లాల శాసనమండలి పట్టభద్రుల నియోజకవర్గం ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో కృష్ణా జిల్లాలో ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చిందని, దీంతో మార్చి 8వతేదీ వరకు ప్రజాసమస్యల పరిష్కారవేదిక(మీకోసం) కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నామని కలెక్టర్ బాలాజీ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రతి సోమవారం మండల, డివిజన్ కేంద్రాలతోపాటు, కలెక్టరేట్‌లో నిర్వహించే మీకోసం కార్యక్రమాన్ని తాత్కాలికంగా వాయిదావేస్తున్నట్లు ఆయన తెలిపారు. ప్రజలు ప్రభుత్వ కార్యాలయాలకు రాకుండా ప్రజాసమస్యల పరిష్కారవేదిక ఆన్‌లైన్ పోర్టల్‌లో సమస్యలను నమోదు చేయొచ్చని సూచించారు.

ఎన్టీఆర్ జిల్లాలోనూ..

కృష్ణలంక: ప్రతి సోమవారం కలెక్టరేట్, రెవెన్యూ డివిజన్లు, మండల కేంద్రాలు, మున్సిపల్ కార్యాలయాల్లో నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదిక(పీజీఆర్ఎస్) కార్యక్రమాన్ని ఎన్టీఆర్ జిల్లాలో ఈనెల 3వ తేదీ నుంచి మార్చి 8వ తేదీ వరకు నిర్వహించబోమని కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు.

సీపీ కార్యాలయంలోనూ..

గుణదల: ప్రతి సోమవారం తమ కార్యాలయంలో నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్) కార్యక్రమాన్ని ఈ నెల 3వ తేదీ నుంచి మార్చి 8వ తేదీ వరకు వాయిదా వేస్తున్నామని నగర పోలీస్ కమిషనర్ ఎస్వీ రాజశేఖర్‌బాబు తెలిపారు.

ఉత్సాహంగా రివర్ క్రాస్ పోటీలు



జెండా ఊపి పోటీలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్

వన్‌టౌన్, ఫిబ్రవరి 2(ఆంధ్రజ్యోతి): విజయవాడ దుర్గాఘాట్ వద్ద ఆదివారం 25వ రివర్ క్రాస్ స్విమ్మింగ్ పోటీలు ఉత్సాహంగా సాగాయి. 600 మంది స్విమ్మర్లు పాల్గొన్నారు. దుర్గాఘాట్ నుంచి దక్షిణం వైపు లోటస్ పాండ్ వరకు ఒకటిన్నర కిలోమీటర్ల నిడివిలో ఈ పోటీలు జరిగాయి. ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ జెండా ఊపి పోటీలను ప్రారంభించారు. ముఖ్య అతిథులుగా అమరావతి ఫెస్టివల్ కమిటీ అధ్యక్షుడు డాక్టర్ కామినేని పట్టాభిరామయ్య, బీజేపీ నాయకుడు పాతూరి నాగభూషణం విచ్చేశారు. కార్యక్రమ కన్వీనర్ డాక్టర్ దాసరి యుగంధర్, ప్రెసిడెంట్ వెలగపూడి వెంకటేశ్వరరావు, సెక్రటరీ మందపాటి నరసారాజు, వైస్ ప్రెసిడెంట్ లింగిపల్లి రామకృష్ణ, ఉమామహేశ్వరరెడ్డి పాల్గొన్నారు. పోటీల అనంతరం ఆక్వా డెవిల్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రాంగణంలో విజేతలకు 50గ్రా, 30గ్రా వెండి నాణేలు, సర్టిఫికెట్లను అందజేశారు.

పురుషుల విభాగంలో విజేతలు వీరే...

10-15 ఏళ్ల కేటగిరీలో యశస్వి(ప్రథమ), సాగి రిషికేష్ వర్మ(ద్వితీయ), షణ్ముఖ రాఘవ (తృతీయ), 16-20 ఏళ్ల కేటగిరీలో సాయి నిహాల్(ప్రథమ), రిత్విక్(ద్వితీయ), కింగ్ జార్జ్(తృతీయ), 21-30 ఏళ్ల కేటగిరీలో పి.వి.సత్యనారాయణ(ప్రథమ), ఎల్.పి.సి.డి.ఆర్ సారథ్రర్(ద్వితీయ), కె.గౌతమ్(తృతీయ), 31-40 ఏళ్ల కేటగిరీలో తులసి చైతన్య(ప్రథమ), నాగార్జున రెడ్డి (ద్వితీయ), 41-50 ఏళ్ల కేటగిరీలో ప్రదీప్‌కుమార్(ప్రథమ), శివగణేష్(ద్వితీయ), శ్రీనివాసరెడ్డి (తృతీయ), 51-60 ఏళ్ల కేటగిరీలో బి.ప్రకాష్‌రావు(ప్రథమ), తులసి నాగరాజు(ద్వితీయ), జొన్నలగడ్డ రామకృష్ణ(తృతీయ), 60 ఏళ్ల పైబడిన విభాగంలో కులశేఖర్(ప్రథమ), మోహనరావు (ద్వితీయ), కాట్రగడ్డ అజయ్(తృతీయ) స్థానాల్లో నిలిచారు.

మహిళా విభాగంలో..

10-15 ఏళ్ల కేటగిరీలో వెన్నశ్రీ(ప్రథమ), రమ్యశ్రీ(ద్వితీయ), నిషా అగర్వాల్(తృతీయ), 16-20 ఏళ్ల కేటగిరీలో కర్ణికగుప్తా(ప్రథమ), శాంతి(ద్వితీయ), రామలక్ష్మి(తృతీయ), 21-30 ఏళ్ల కేటగిరీలో మానస(ప్రథమ), ప్రమోదోత్తమ (ద్వితీయ), కీర్తన(తృతీయ), 31-40 ఏళ్ల కేటగిరీలో కిరణ్‌మౌనిక(ప్రథమ), డింపుల్ కృష్ణ(ద్వితీయ), శకుంతల దేవి(తృతీయ), 41-50 ఏళ్ల కేటగిరీలో సునీత(ప్రథమ), శృతి ప్రసాద్(ద్వితీయ), లక్ష్మీసౌజన్య(తృతీయ), 51-60 ఏళ్ల కేటగిరీలో ఇంద్రాణి(ప్రథమ), పద్మప్రియ(ద్వితీయ), సీహెచ్‌రజని(తృతీయ), 60 ఏళ్లపైన విభాగంలో పద్మప్రియ(ప్రథమ), సూర్యకాంతం(ద్వితీ య), విజయశ్రీ గుప్తా(తృతీయ)స్థానాల్లో నిలిచారు.



కృష్ణా, ఐఎస్‌బీఎం యూనివర్సిటీల పేరుతో నకిలీ డిగ్రీ సర్టిఫికెట్లు

నకిలీ డిగ్రీ సర్టిఫికెట్ల దందా!

కృష్ణా యూనివర్సిటీ డిగ్రీ సర్టిఫికెట్లకు నకిలీ మకిలి

● యువకులను మభ్యపెట్టి నకిలీ ధ్రువీకరణ పత్రాలు అంటకట్టిన ముఠా .. ఒక్కో సర్టిఫికెట్‌కు రూ.60 వేల నుంచి రూ.లక్ష వరకు వసూలు
● కొత్తపేటలోని ఓ నెట్ సెంటర్‌లో తయారీ?
● ప్రశ్నించిన యువకులకు బెదిరింపులు

బెజవాడ పాతబస్తీలో నకిలీ డిగ్రీ సర్టిఫికెట్ల దందా వెలుగులోకి వచ్చింది. యూనివర్సిటీలో చదువుకోకపోయినా ఒరిజినల్ సర్టిఫికెట్లను ఇప్పిస్తామంటూ నమ్మబలికి రూ.లక్షలు గుంచుతున్న ముఠా దందా బహిర్గతమైంది. సర్టిఫికెట్లు తీసుకున్న వారిలో కొందరు వన్‌టౌన్‌లోని కేబీఎన్ కాలేజీలోను, కృష్ణా యూనివర్సిటీలోనూ పరిశీలించడంతో అవి నకిలీవని తేలింది. దీంతో నకిలీ సర్టిఫికెట్ల బాగోతం వెలుగులోకి వచ్చింది. బాధిత యువకులు కొంత మంది పోలీసులకు ఫిర్యాదు చేస్తామంటూ ధైర్యంగా ముందుకు రావటంతో ముఠా దందా వెలుగులోకి వస్తోంది.

(ఆంధ్రజ్యోతి-వన్‌టౌన్): జగ్గుపిళ్ల ఈశ్వర్ సాయి గణేష్ అనే విద్యార్థికి కృష్ణా యూనివర్సిటీకి అనుబంధంగా ఉన్న కాకరపర్తి భావన్నారాయణ కాలేజీ(కేబీఎన్) పేరుతో డిగ్రీ సర్టిఫికెట్‌ను ముఠా అంటకట్టింది. గణేష్ ఒక్కరే కాకుండా అనేక మంది నకిలీ డిగ్రీ సర్టిఫికెట్లు పొందినట్టు తెలుస్తోంది. ఇందులో తమ తప్పేమీ లేదని, తమను మభ్యపెట్టడం వల్లనే డబ్బులు చెల్లించామని, పోలీసులకు అన్ని వాస్తవాలు చెబుతామని బాధితులు అంటున్నారు. కృష్ణా యూనివర్సిటీనే కాకుండా ఐఎస్‌బీఎం యూనివర్సిటీ పేరుతోనూ యువకులకు డిగ్రీ సర్టిఫికెట్లు ఇచ్చినట్టుగా వెలుగుచూసింది. ఇంకా అనేక యూనివర్సిటీలకు చెందిన నకిలీ సర్టిఫికెట్లను పొందినట్టుగా విద్యార్థులు చెబుతున్నారు.

ముఠా సూత్రధారి ఉపాధ్యాయుడు..

కొత్తపేట నెహ్రూబొమ్మ సెంటర్‌లోని ఓ నెట్ సెంటర్ కేంద్రంగా ఈ బాగోతం నిర్వహిస్తున్నట్టు విద్యార్థులు చెబుతున్నారు. నకిలీ సర్టిఫికెట్ల ముఠా సూత్రధారుడు గతంలో పలు పాఠశాలల్లో ఉపాధ్యాయుడిగా పనిచేసినట్టు తెలుస్తోంది. గతంలో వన్‌టౌన్‌లోని రాకేష్ పబ్లిక్ స్కూల్‌లో ఏడో తరగతి కామన్ పరీక్షకు సంబంధించిన ప్రశ్నపత్రాల లీక్‌లో కూడా ఇతను సూత్రధారి అని తెలుస్తోంది. ఏ డిగ్రీ కావాలన్నా ఇట్టే తయారు చేసి ఇచ్చేస్తున్నారని బాధితులు చెబుతున్నారు. తమకు మాత్రం ఒరిజినల్ యూనివర్సిటీ సర్టిఫికెట్ అని చెప్పి డబ్బులు తీసుకున్నారని బాధితులు చెబుతున్నారు. ఇందుకుగాను ఒక్కో సర్టిఫికెట్‌కు రూ.60 వేల నుంచి లక్ష రూపాయల వరకు వసూలు చేశారని చెబుతున్నారు. తమ చేతికి వచ్చిన సర్టిఫికెట్లు నకిలీవని తేలడంతో మోసపోయిన విషయం అర్థమైందని అంటున్నారు. తమను మభ్యపెట్టి నకిలీ ధ్రువీకరణ పత్రాలు అంటకట్టారని వాపోతున్నారు.

పంజా సెంటర్‌కు చెందిన వ్యక్తి ప్రధాన సూత్రధారి

నకిలీ సర్టిఫికెట్ల ప్రధాన సూత్రదారి పంజా సెంటర్‌లో ఉంటున్నట్లు సమాచారం. ఇతను పలు సంఘాలకు ప్రాతినిధ్యం వహిస్తున్నట్లు ఐడీ కార్డు తగిలించుకుని హవా సాగిస్తున్నాడని సమాచారం. ఇతని సోదరుడు ఒకరు పోలీసు శాఖలో పనిచేస్తుండడంతో అతని పేరు చెప్పి తనను నకిలీ సర్టిఫికెట్ల గురించి అడిగిన వారిపై బెదిరింపులకు దిగుతున్నాడని విద్యార్థులు చెబుతున్నారు.

నకిలీవి అని తేల్చిన కేబీఎన్ యాజమాన్యం, కృష్ణా యూనివర్సిటీ

జగ్గుపిళ్ల ఈశ్వర్ సాయి గణేష్‌కు కేబీఎన్ కాలేజీ పేరిట జారీ అయిన డిగ్రీ సర్టిఫికెట్‌పై కాలేజీ యాజమాన్యాన్ని వివరణ కోరగా నకిలీవని తెలిపింది. దీనిపై కృష్ణా యూనివర్సిటీ అధికారులను వివరణ కోరగా నకిలీ సర్టిఫికెట్ అని వారు కూడా తేల్చి చెప్పారు.

ఇంద్రకీలాద్రిపై భక్తుల కిటకిట



అంతరాలయంలో..

వన్‌టౌన్, ఫిబ్రవరి 2(ఆంధ్రజ్యోతి): ఇంద్రకీలాద్రి భక్తులతో కిటకిటలాడింది. ఆదివారం సందర్భంగా దూరప్రాంతాల నుంచి భక్తులు భారీగా తరలివచ్చారు. క్యూలలో బారులు తీరారు. గుణదల ప్రాంతానికి చెందిన చింతలపాటి మల్లికార్జునరావు, ఆయన కుటుంబ సభ్యులు దుర్గమ్మకు 120 గ్రాముల బంగారు చైన్, రెండు మంగళసూత్రాలు దుర్గమ్మకు కానుకగా డిప్యూటీ ఈవో ఎం.రత్నరాజుకు అందజేశారు.

సూర్యోపాసన ఆర్జిత సేవ

ఆలయ వైదిక కమిటీ సూచనల మేరకు లోక కల్యాణార్థం, భక్తజన శ్రేయస్సు కోసం సూర్యోపాసన ఆర్జిత సేవను అదనంగా నిర్వహిస్తున్నట్లు దేవస్థానం ఆదివారం ఒక ప్రకటనలో తెలిపింది. తొమ్మిది రోజుల పాటు జరగనున్న ఈ సేవల్లో పాల్గొనే భక్తులు (దంపతులకు) రూ.1,000 చెల్లించాలి. మహామండపం ఏడో అంతస్థు కళావేదిక ప్రాంగణంలో రోజూ ఉదయం 8 గంటలకు ఈ ఆర్జిత సేవ నిర్వహిస్తారు.

రిజర్వ్ మద్యం షాపులకు ఉపకులం ధ్రువీకరణ తప్పనిసరి

● జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ శ్రీనివాసరావు

విజయవాడ, ఫిబ్రవరి 2(ఆంధ్రజ్యోతి): కల్లుగీత కులాలకు ప్రభుత్వం రిజర్వు చేసిన మద్యం షాపులకు దరఖాస్తులు చేసుకునే వారు కచ్చితంగా ఉపకులానికి సంబంధించిన ధ్రువీకరణపత్రాన్ని రెవెన్యూ అధికారుల వద్ద నుంచి తీసుకుని సమర్పించాలని జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ శ్రీనివాసరావు తెలిపారు. గీత కులాల్లో గౌడ్, గౌడ, శెట్టిబలిజ ఉపకులాలు ఉన్నట్టు స్పష్టమవుతోందన్నారు. ఈ మూడే కాకుండా ఇందులో అనేక ఉపకులాలు ఉన్నాయన్నారు. వాళ్లంతా గౌడ్, గౌడ, శెట్టిబలిజతోపాటు ఆ ఉపకులాలకు సంబంధించిన ధ్రువీకరణపత్రాలను దరఖాస్తుకు జత చేయాలని సూచించారు. ఉపకులాల ధ్రువీకరణపత్రాలు లేని దరఖాస్తులను తిరస్కరిస్తామని వెల్లడించారు.

విజయవాడ టు దుబాయ్!

(5వ పేజీ తరువాయి)

విమానాశ్రయాన్ని ఉపయోగించుకుంటారన్న విషయాన్ని ఎయిర్‌పోర్టు అధికారులు ఎమిరేట్స్ బృందం దృష్టికి తీసుకువచ్చారు. విజయవాడ విమానాశ్రయ పాసెంజర్ క్యాచ్‌మెంట్ పరిధిలో ఎంతమంది ఎన్ఆర్ఐలు ఉన్నారు? టూరిస్టులు ఎంత మంది ఉన్నారు? వారి కదలికలు ఎలా ఉంటాయి? ఈ ప్రాంతాల ప్రజలు ఏయే విమానాశ్రయాల నుంచి విదేశాలకు వెళుతున్నారు? విదేశీ విద్య కోసం ఎవరెవరు వెళుతున్నారు? బిజినెస్ పీపుల్ సంఖ్య ఎంత ఉంటుంది? వారి అవసరాలు ఏమిటి? అన్న అంశాలపై ఎమిరేట్స్ చాలా లోతుగా అధ్యయనం చేస్తోంది. ఈ ప్రాంతాల నుంచి విదేశాలకు వెళుతున్న వారి వివరాలను కూడా ఆయా విమానాశ్రయాల నుంచి డేటా సేకరిస్తున్నట్టు తెలుస్తోంది.

వీజీఎఫ్ విధానంలో నడిపేందుకు గతంలో నిర్ణయం

విజయవాడ నుంచి దుబాయ్‌కు విమాన సర్వీసును వయబిలిటీ గ్యాప్ ఫండింగ్ (వీజీఎఫ్) విధానంలో నడిపించేందు గత టీడీపీ ప్రభుత్వం హయాంలో నిర్ణయం తీసుకోవటం జరిగింది. అప్పట్లో ఏపీ ఎయిర్‌పోర్టు డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ద్వారా ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహించింది. ప్రజాభిప్రాయ సేకరణలో దుబాయ్‌కు విమాన సర్వీసు నడపాలని వేలాది సంఖ్యలో ప్రజలు డిమాండ్ చేశారు. అంతకు ముందు విజయవాడ నుంచి సింగపూర్‌కు విమాన సర్వీసు నడిపే విషయంలోనూ గత టీడీపీ ప్రభుత్వం ప్రజాభిప్రాయ సేకరణ జరిపింది. సింగపూర్ సర్వీసుకు కూడా వేలాది సంఖ్యలో ప్రజలు సానుకూలతను తెలిపారు. దీంతో అప్పట్లో విజయవాడ - సింగపూర్‌కు వీజీఎఫ్ పద్ధతిలో విమానం నడిపారు. ఆ విమానం నూరుశాతం ఆక్యుపెన్సీ రేషియోతో నడిచింది. అలాగే దుబాయ్ సర్వీసును కూడా ప్రారంభించే సమయానికి ఎన్నికలు వచ్చాయి. దీంతో అప్పట్లో విమాన సర్వీసు ప్రారంభించటానికి వీలు పడలేదు. దుబాయ్ అంటే ప్రపంచంలోనే డెస్టినేషన్ ఎయిర్‌పోర్టులలో ప్రధానమైన వాటిలో ఒకటి. డెస్టినేషన్ ఎయిర్‌పోర్టు అంటే అక్కడి నుంచి ప్రపంచంలోని ఏ దేశానికైనా చేరుకోవటానికి అవకాశం ఉంటుంది. ఆ తర్వాత క్రమంలో విజయవాడ నుంచి షార్జాకు రెండు విమాన సర్వీసులు నడుస్తున్నాయి. విజయవాడ నుంచి దుబాయ్‌కు అవకాశం ఉన్నప్పటికీ విమాన సర్వీసు కల నెరవేరటం లేదు. దుబాయ్‌కు విమాన సర్వీసు కోసం ఎదురు చూస్తున్న దశలో అరబ్ ఎమిరేట్స్ ఎయిర్‌లైన్స్ విజయవాడ నుంచి దుబాయ్‌కు సాధ్యాసాధ్యాలను పరిశీలించటంతో పాటు సర్వే నిర్వహించటంతో కొత్త ఆశలు చిగురిస్తున్నాయి.

బ్రాయిలర్ ధరలు	
అమరావతి	(రూ.లలో)
బ్రాయిలర్ బర్డ్	125,134, 145
చికెన్ విత్ స్కిన్	240
చికెన్ స్కిన్‌లెస్	250
నెక్ కోడిగుడ్డు ధర (100)	
విజయవాడ జోన్ రైతు ధర రూ. 480	

ఐనంపూడిలో సుదర్శన హోమం

పమిడిముక్కల, ఫిబ్రవరి 2 (ఆంధ్రజ్యోతి) : ఐనంపూడిలో శ్రీరుక్మిణీ సత్యభామా సమేత వేణు గోపాలస్వామి ఆలయంలో సోమవారం నూతన విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమం సందర్భంగా జరుగుతున్న పూజా కార్యక్రమాల్లో భాగంగా ఆదివారం ఉదయం శ్రీవిష్వక్సేన ఆరాధన, పుణ్యాహం, సుదర్శనపూజ, జలాదివాసం, అదివాసాంగ హోమం, సుదర్శన హోమం నిర్వహించారు. సాయంత్రం గ్రామోత్సవం నిర్వహించగా ఐనంపూడి పరిసర గ్రామాల నుంచి భక్తులు పెద్దయెత్తున్న పాల్గొన్నారు.



హోమం నిర్వహిస్తున్న వేదపండితులు

వైభవంగా ధ్వజస్తంభ ప్రతిష్ఠ

దాసాంజనేయస్వామి ఆలయంలో ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు దంపతుల ప్రత్యేక పూజలు

హనుమాన్‌జంక్షన్, ఫిబ్రవరి 2 (ఆంధ్రజ్యోతి) : స్థానిక బాపులపాడు దాసాంజనేయస్వామి ఆలయంలో ధ్వజస్తంభ ప్రతిష్ఠా మహోత్సవం ఆదివారం వైభవంగా నిర్వహించారు. ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు సతీసమేతంగా ఈ కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు మారేపల్లి శ్రీనివాసాచార్యులు పర్యవేక్షణలో మారేపల్లి నరసింహాచార్యులు, వేదాల వేంకటాచార్యులు బృందం గత నెల 30 నుంచి ధ్వజస్తంభ ప్రతిష్ఠ సంబంధించిన పూజా కార్యక్రమాలు, హోమాలు, నిత్యార్చనలు, విష్ణు సహస్ర నామ పారాయణం ఘనంగా నిర్వహించారు. ఆదివారం ధ్వజస్తంభ ప్రతిష్ఠతో పాటు యంత్ర స్థాపన, ఉత్సవ విగ్రహాల ప్రతిష్ఠ కార్యక్రమాలను వైభవంగా జరిపారు. అనంతరం ఆలయ దర్శనం, సీతారాముల శాంతి కల్యాణం నిర్వహించారు. ఈ సందర్భంగా 8 వేల మంది భక్తులకు అన్న సంతర్పణ చేశారు. ఈ కార్యక్రమాన్ని ఆలయ కమిటీ సభ్యులు మొవ్వా నాగరాజు, వడ్డిల్లి లక్ష్మీ, నడింపల్లి వెంకట సోమరాజు తదితరులు పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రముఖులు సుంకర సుభాష్ చంద్రబోస్, జనసేన వీర మహిళ సింగవరపు సత్యవతి, తదితరులు పాల్గొన్నారు.



ధ్వజస్తంభ ప్రతిష్ఠా మహోత్సవంలో ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు దంపతులు

దేవతామూర్తులకు పట్టువస్త్రాలు

దాసాంజనేయస్వామి ఆలయ ధ్వజస్తంభ ప్రతిష్ఠ మహోత్సవంలో పాల్గొన్న అనంతరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు దంపతులు బాపులపాడు ధర్మకోనేరు చెరువు గట్టు మీద శ్రీభ్రమరాంబ సమేత శ్రీశైల మల్లికార్జున స్వామి ఆలయాన్ని సందర్శించారు. ఆలయంలోని దేవతామూర్తులకు పట్టువస్త్రాలు సమర్పించారు. ఆలయ కమిటీ సభ్యులు గూడవల్లి చిన్నా, వీరమాచనేని నాగయ్య, తమిరి రమేశ్ తదితరులు ఎమ్మెల్యేను ఆలయ మర్యాదలతో సత్కరించి తీర్థప్రసాదాలు అందించారు. ఈ కార్యక్రమంలో నాయకులు దయాల రాజేశ్వరరావు, ఆళ్ల గోపాలకృష్ణ, వేములపల్లి శ్రీనివాసరావు, మూల్పూరి సాయి కల్యాణి, చిరుమామిళ్ల సూర్యం, అట్లూరి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

వరసిద్ధి వినాయకస్వామి ఆలయ నిర్మాణానికి యార్లగడ్డ శంకుస్థాపన

విజయవాడ రూరల్ : విజయవాడ రూరల్ మండలం నున్న వరసిద్ధి వినాయక స్వామి ఆలయ నిర్మాణానికి ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు ఆదివారం శంకుస్థాపన చేశారు. నున్న మున్సిపల్ టీచర్స్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్మించనున్న ఆలయ నిర్మాణానికి ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు, జ్ఞానేశ్వరి దంపతులు భూమిపూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా పలు పుర గ్రామస్తులు ఆలయ నిర్మాణానికి విరాళాలను ప్రకటించారు. ఈ కార్యక్రమంలో కాలనీ అసోసియేషన్ సభ్యులు, తెలుగుదేశం పార్టీ నేతలు పాల్గొన్నారు.



గన్నవరం న్యాయాధికారి బి.శిరీషకు అమ్మవారి చిత్రపటాన్ని బహుకరిస్తున్న ఈవో కొండలరావు

కొండాలమ్మకు ప్రత్యేక పూజలు

గుడ్లవల్లేరు, ఫిబ్రవరి 2 (ఆంధ్రజ్యోతి) : వేమవరం కొండాలమ్మ ఆలయంలో ఆదివారం 20 వేల మంది భక్తులు అమ్మవారిని దర్శించుకొన్నారని ఆలయ కార్యనిర్వహణాధికారి ఆకుల కొండలరావు తెలిపారు. అమ్మవారిని గన్నవరం జూనియర్ సివిల్ జడ్జి బి.శిరీష ప్రత్యేకంగా దర్శించుకున్నారు. వారికి ప్రత్యేక దర్శనం, పూజా,హారతి అనంతరం ఆలయ సంప్రదాయం ప్రకారం సత్కరించి అమ్మవారి చీర, చిత్రపటాలను కార్యనిర్వహణాధికారి ఆకుల కొండలరావు అందజేశారు.



పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్న వేదపండితులు

సరస్వతీదేవి ఉపాలయంలో పంచలోహ విగ్రహం ప్రతిష్ఠ

గుడ్లవల్లేరు, ఫిబ్రవరి 2 (ఆంధ్రజ్యోతి) : సిద్దేశ్వరస్వామి దేవస్థానంలో నూతనంగా నిర్మించిన సరస్వతీదేవి ఉపాలయంలో సరస్వతీ అమ్మవారి పంచలోహ విగ్రహ ప్రతిష్ఠా మహోత్సవాలు ఆదివారం ప్రారంభమయ్యాయి. ఆదివారం గణపతిపూజ,గోపూజ,పుణ్యాహవాచనం,పచగవ్యప్రాశన, ఋత్వికవరణ,దీక్షాధారణ, అఖండస్థాపన, అంకురార్పణ, మండపారాధన, కలశస్థాపన, అగ్నిప్రతిష్ఠాపన, దీక్షాహోమాలు నిర్వహించారు. సోమవారం అమ్మవారి పంచలోహ విగ్రహ ప్రతిష్ఠ, శిఖర ప్రతిష్ఠలు ఉదయం 11.49 నిమిషాలకు నిర్వహించనున్నారు. కార్యక్రమాల్లో కొసరాజు వెంకటాద్రి(పెద బాబు), వల్లభనేని వెంకటరావు, వల్లభనేని బాబూరావు, వల్లభనేని వెంకట సుబ్బారావు చౌదరి, గుత్తికొండ సుభాష్ చంద్రబోస్, అడుసుమిల్లి వీరభద్రరావు, అన్నే ప్రసాదరావు, ఎం.కృష్ణ, సూరపనేని పరందామయ్య పాల్గొనగా జ్యోశ్యుల కార్తీకేయశర్మ బృందంచే పూజాది కార్యక్రమాలు నిర్వహించారు.

4న పెద్దశివాలయంలో సూర్యారాధన, చండీహోమం

గుడివాడ, ఫిబ్రవరి 2 (ఆంధ్రజ్యోతి) : స్థానిక బంటుమిల్లి రోడ్డులోని భీమేశ్వరస్వామి దేవస్థానంలో ఈ నెల 4న రథసప్తమి సందర్భంగా ఉదయం 6.30 నుంచి 10 గంటల వరకు సూర్య ఆరాధన, చండిహోమం నిర్వహిస్తున్నట్టు ఎన్ఆర్ఐ యెలిశెట్టి జగన్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.

వేకనూరు, బందరులో..

అవనిగడ్డ రూరల్ : వేకనూరు సూర్యనారాయణస్వామి దేవాలయం ఈ నెల 4వ తేదీన జరిగే రథసప్తమి వేడుకలకు ముస్తాబైంది. విగ్రహాలకు రంగులు వేశారు. మంగళవారం స్వామి వారికి విశేష అభిషేకాలు, నిజ రూప దర్శనం, అనంతరం సూర్యనమస్కారాలు, సహస్రనామ పూజ, శాంతి కళ్యాణం నిర్వహించనున్నారు.

మచిలీపట్నం టౌన్ : రథసప్తమి సందర్భంగా మంగళవారం కన్యకాపరమేశ్వరీ దేవాలయంలో సూర్యభగవానుడికి ప్రత్యేక అర్చనలు నిర్వహించనున్నట్టు ఆలయ కమిటీ అధ్యక్షుడు మామిడి మురళీకృష్ణ, కార్యదర్శి మోటమర్రి బాబాప్రసాద్ ఆదివారం తెలిపారు.



న్యాయ అవగాహన సదస్సులో మాట్లాడుతున్న ఉయ్యూరు న్యాయాధికారి శ్రీహరి

సీనియర్ సిటిజన్ యాక్ట్‌పై అవగాహన

ఉయ్యూరు, ఫిబ్రవరి 2 (ఆంధ్రజ్యోతి) : సీనియర్ సిటిజెన్స్‌కు అండగా యాక్ట్ అమలులో ఉందని, దీనిపై అవగాహన పెంచుకుని అవసరమైనప్పుడు సద్వినియోగం చేసుకోవాలని ఉయ్యూరు న్యాయాధికారి కె శ్రీహరి అన్నారు. ఏజీ అండ్ ఎస్‌జీఎస్ కళాశాల వాకర్స్ అసోసియేషన్, మండల లీగల్ సర్వీసెస్ అథారిటీ ఆధ్వర్యంలో ఆదివారం కళాశాల ఆవరణలో న్యాయ అవగాహన సదస్సులో శ్రీహరి పాల్గొని సీనియర్ సిటిజెన్ యాక్ట్ గురించి అవగాహన కల్పించారు. సీనియర్ సిటిజెన్స్‌కు న్యాయపరంగా ఉన్న హక్కులు వివరించి, సమాజంలో నానాటికి పెరుగుతున్న డ్రగ్స్ వినియోగాన్ని అరికట్టడంలో సీనియర్ సిటిజెన్స్ బాధ్యతను సవివరంగా తెలియజేశారు. మండల లీగల్ సర్వీసెస్ అథారిటీ ద్వారా, నిర్వహించే సామాజిక సేవా కార్యక్రమాలు పేదలు, మహిళలు, వయోవృద్ధులకు అందించే ఉచిత న్యాయ సహాయం, తదితర అంశాలను వివరించారు. మాజీ మంత్రి వడ్డే శోభనాద్రీశ్వరరావు మాట్లాడుతూ, గ్రామ సెక్రటరీ నుంచి సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి వరకు అందరూ రాజ్యాంగానికి లోబడి నిజాయితీగా పనిచేయాలన్నారు. రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు ప్రజలకు రాజ్యాంగం కల్పించిన హక్కులను సమర్థవంతంగా పరిరక్షించాలన్నారు. ఉయ్యూరు బార్ అసోసియేషన్ కార్యదర్శి జి శ్రీకృష్ణకుమార్ అధ్యక్షతన జరిగి కార్యక్ర మంలో అసోసియేషన్ గౌరవ అధ్యక్షుడు నూకల సాంబశివరావు, అధ్యక్ష కార్యదర్శులు సత్తార్, పూర్ణచంద్రరావు, జిల్లా అసిస్టెంట్ గవర్నర్ బాపిరాజు, తులసీరామ్, జూనియర్ కళాశాల డైరెక్టర్ వినయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

మత్స్యకారుడు సముద్రంలో గల్లంతు

మచిలీపట్నం టౌన్, ఫిబ్రవరి 2 (ఆంధ్రజ్యోతి) : సముద్రంలో చేపల వేటకు వెళ్లిన సత్రవపాలెంకు చెందిన మత్స్యకారుడు చింతా ఏడుకొండలు అలియాస్ సుబ్బారావు (61) గల్లంతయ్యాడు. శనివారం అర్ధరాత్రి 12 గంటల వరకు అందరితో కలసి కబుర్లు చెప్పి పడవ బోర్డుపై ఏడుకొండలు పడుకున్నాడు. ఆదివారం తెల్లవారుజామున ఏడుకొండలు కనిపించలేదు. తోటి మత్స్యకారులు సముద్రంలో తీవ్రంగా గాలించారు. ప్రయోజనం లేకపోవడంతో కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. మెరైన్ పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు.



చట్టాలపై అవగాహన కల్పిస్తున్న హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ ప్రతినిధులు

గురుకుల విద్యార్థినులకు చట్టాలపై అవగాహన

చల్లపల్లి, ఫిబ్రవరి 2 (ఆంధ్రజ్యోతి) : హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోవాడ ప్రశాంతి ఆధ్వర్యంలో చల్లపల్లి గురుకుల పాఠశాలలో విద్యార్థినులకు నేత్ర పరీక్షలు జరిపారు. ఫౌండేషన్ కృష్ణాజిల్లా గౌరవ అధ్యక్షులు, మోడరన్ ఐ కేర్ నేత్రవైద్యులు డాక్టర్ జి.భానుమూర్తి బాలికలకు నేత్ర పరీక్షలు నిర్వహించి దృష్టిలోపాలు ఉన్న వారిని గుర్తించి కళ్లజోళ్లు అవసరమని సూచించారు. మానవ హక్కు లు, బాలల హక్కులు, విద్యాహక్కులు, బాల్యవివాహాలు, గుడ్ టచ్, బ్యాడ్ టచ్, బాలకార్మిక నిర్మూలన తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ప్రిన్సిపాల్ పి.అరుణకుమారి, నేత్రవైద్యశాల సిబ్బంది పాల్గొన్నారు

అపూర్వ ఆత్మీయ సమ్మేళనం

40 ఏళ్ల తరువాత కలుసుకున్న గన్నవరం పాఠశాల విద్యార్థులు

గన్నవరం, ఫిబ్రవరి 2 (ఆంధ్రజ్యోతి) : వాళ్లందరు నాలుగు దశాబ్దాల క్రితం పదవ తరగతి చదువుకున్నారు. పిల్లలు, మనుమలు, మనుమలాండ్రలతో ఆడుకుంటూ వివిధ స్థాయిలో దేశ విదేశాల్లో స్థిరపడ్డారు. 40 ఏళ్ల తరువాత అందరూ కలవాలని వాట్సాప్ గ్రూప్ ద్వారా అనుకున్నారు. గన్నవరం బాలుర ఉన్నత పాఠశాలలో 1984-85 పదవ తరగతి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం ఉత్సాహంగా జరిగింది. నాలుగు పదుల తరువాత కలుసుకున్న పూర్వ విద్యార్థులందరూ ఒకరినొకరు ఆలింగనం చేసుకుని యోగక్షేమాలు తెలుసుకున్నారు. ఆనాడు విద్యాబుద్ధులు నేర్పిన గురువులు టీఎస్ఆర్‌కె ప్రసాద్, కె.జయరాజు, పి.రామానుజచార్యులు, డి.సాంబశివరావులను దుశ్శాలువ, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. సీహెచ్ చంద్రశేఖర్ అధ్యక్షతన జరిగిన ఆత్మీయ సమ్మేళనంలో కస్తూరి అప్పారావు, కార్యదర్శి దామెర సీతారామయ్య, కోశాధికారి కోనేరు రవి కుమార్, కొల్లిపర శివప్రసాద్, సజ్జ శ్రీనివాసరావు, నక్కా ఏడుకొండలు, ఆవుటపల్లి పార్థసారథి తదితరులు పాల్గొన్నారు.



ఆనాటి గురువులతో 1984-85 బ్యాచ్ పదో తరగతి విద్యార్థులు

వేర్వేరు రోడ్డు ప్రమాదాల్లో ఇద్దరి మృతి

పెద్దకర్మకు వెళ్లి వస్తూ లారీ ఢీకొని వృద్ధుడి మృతి

చల్లపల్లి, ఫిబ్రవరి 2 (ఆంధ్రజ్యోతి) : మండల పరిధిలోని లక్ష్మీపురం సమీపంలో పలుగులగండి వద్ద (గుండేరు వంతెనపై) జాతీయ రహదారిపై ఆదివారం మధ్యాహ్నం ఘోర రోడ్డుప్రమాదం జరిగింది. బంధువుల ఇంట పెద్దకర్మకు వెళ్లివస్తున్న వృద్ధుడు రోడ్డుప్రమాదంలో దుర్మరణం చెందాడు. రామానగరం గ్రామానికి చెందిన వేములపల్లి వెంకట పూర్ణచంద్రరావు (85) దాలిపర్రులోని బంధువుల ఇంటపెదకర్మ కార్యక్రమానికి వెళ్లివస్తున్నారు. టీవీఎస్ ఎక్స్‌ఎల్ వాహనంపై తిరిగివస్తున్న ఆయన దాలిపర్రు రోడ్డులో నుంచి మలుపుతిరిగి జాతీయ రహదారి మీదకు చేరుకున్న సమయంలో బందరు వైపు నుంచీ వస్తున్న లారీ ఢీకొంది. వృద్ధుడి తలమీదుగా లారీ టైరు వెళ్లటంతో అక్కడికక్కడే మృతి చెందారు. మృతుని మేనల్లుడు సైతం మరో వాహనంపై దాలిపర్రు నుంచి వస్తూ ప్రమా ద విషయమై బంధువులు, పోలీసులకు సమాచారం అందించారు. చల్లపల్లి ఎస్సై పిఎస్‌వి.సుబ్రహ్మణ్యం సిబ్బందితో కలిసి సంఘటనా ప్రదేశానికి వెళ్లి ప్రమాద కారణాలు తెలుసుకున్నారు. మృతదేహాన్ని శవపరీక్షకు అవనిగడ్డ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. మృతునికి భార్య, కుమారుడు ఉండగా, కుమారుడు అమెరికాలో నివసిస్తున్నారు. మృతుడి మేనల్లుడు బి.సాయివరప్రసాద్ ఫిర్యాదు మేరకు చల్లపల్లి ఎస్సై కేసు దర్యాప్తు చేస్తున్నారు.

బైక్ అదుపుతప్పి..

అవనిగడ్డ : పులిగడ్డ వద్ద జాతీయ రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో అవనిగడ్డ రెండో వార్డుకి చెందిన కోసూరు అభిరామ్ (32) దుర్మరణం చెందాడు. మోపిదేవిలోని బ్రాందీషాపులో వాటా ఉండటంతో మధ్యాహ్నం భోజనం సమయంలో అవనిగడ్డ వస్తుండగా పులిగడ్డ సర్కిల్ సమీప ప్రాంతంలో వాహనం అదుపు తప్పి ప్రమాదానికి గురయ్యాడు. ఈ ఘటనలో అభిరామ్ అక్కడికక్కడే మృతి చెందాడు. పోస్టుమార్టం అనంతరం అభిరామ్ బంధువులకి అప్పగించారు. మృతి చెందిన అభిరామ్‌కు భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు. ఈ సంఘటనతో అవనిగడ్డలో విషాద ఛాయలు అలుముకున్నాయి. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



బాలయేసు గ్రామోత్సవంలో విశ్వాసులు

ఘనంగా బాలయేసు గ్రామోత్సవం

హనుమాన్‌జంక్షన్, ఫిబ్రవరి 2 (ఆంధ్రజ్యోతి) : స్థానిక గుడివాడ రోడ్డులోని అద్భుత బాలయేసు మందిరంలో గతనెల 30 నుంచి నిర్వహిస్తున్న తిరునాళ్ల ముగింపు సందర్భంగా ఆదివారం జంక్షన్‌లో గ్రామోత్సవం ఘనంగా నిర్వహించారు. పెద్ద ఎత్తున క్రైస్తవ విశ్వాసులు గ్రామోత్సవంలో పాల్గొన్నారు. పెరికీడు సహాయ మాత టవర్ నుంచి ప్రారంభించిన గ్రామోత్సవం జంక్షన్ నాలుగు రోడ్లలో సాగింది. మచిలీపట్నం మేత్రాసన ఎడ్యుకేషన్ డీజీఎం పల్లె జోజి బాబు, వికరయట్ జనరల్ పసల తోమాస్ ఆధ్వర్యంలో దివ్య పూజలు నిర్వహించారు. జ్యోతినగర్ చర్చి ఫాదర్ చేబ్రోలు జోసెఫ్ తంబి, ఆధ్వర్యంలో నిర్వహించిన గ్రామోత్సవంలో చర్చి నిర్వాహకులు, జెఎంజే సిస్టర్స్, మరియ దళసభ్యులు పాల్గొన్నారు. తిరునాళ్ల ముంగిపు సందర్భంగా వేలాది మందికి అన్నసంతర్పణ చేశారు.



నున్నలో లక్ష డప్పులు వేల గొంతుల పోస్టర్ ఆవిష్కరణలో ఎమ్మార్పీఎస్ నాయకులు

లక్ష డప్పులు, వేల గొంతుల పోస్టర్ ఆవిష్కరణ

విజయవాడ రూరల్, ఫిబ్రవరి 2 (ఆంధ్రజ్యోతి) : ఎస్సీ వర్గీకరణను కోరుతూ ఈ నెల 7న హైదరాబాద్‌లో ఎమ్మార్పీఎస్ నిర్వహించనున్న లక్ష డప్పులు, వేల గొంతుల కార్యక్రమ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం ఆదివారం నున్నలో జరిగింది. స్థానిక ఎమ్మార్పీఎస్ కార్యాలయంలో గన్నవరం నియోజకవర్గ ఎమ్మార్పీఎస్ నేతలు పోస్టర్‌ను ఆవిష్కరించారు. అనంతరం డప్పులతో ఊరేగింపు నిర్వహించి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నేతలు మంద వేణు మాదిగ, చిల్లిముంత కొటేశ్వరరావు, పురిటిగడ్డ దేవదాసు, తగరం సుబ్బారావు, తదితరులు పాల్గొన్నారు.





బ్రహ్మోత్సవాలకు హంసలదీవి ముస్తాబు

కోడూరు, ఫిబ్రవరి 2 (ఆంధ్రజ్యోతి) : హంసలదీవి రుక్మిణీ సత్యభామ సమేత వేణుగోపాలస్వామి ఆలయాన్ని బ్రహ్మోత్సవాలకు సర్వాంగ సుందరంగా ముస్తాబు చేస్తున్నారు. దేవదాయ శాఖ ఆధీనంలో ఉన్న హంసలదీవి క్షేత్రాన్ని గతేడాది కర్నాటకలోని శృంగేరి పీఠం దత్తత తీసుకుంది. శృంగేరీ పఠం తరఫున తిరుమల తిరుపతి వేద పాఠశాల ప్రిన్సిపాల్ కుప్పా సుబ్రహ్మణ్యం అవధాని ప్రస్తుతం ఆలయ ధర్మాధికారిగా బాధ్యతలు తీసుకొని అభివృద్ధి పనులు నిర్వహిస్తున్నారు. ఈనెల 10వ తేదీ నుంచి ఆలయంలో స్వామివార్ల బ్రహ్మోత్సవాలు జరగనుండగా, అందుకు సంబంధించిన ఏర్పాట్లను చేస్తున్నారు. ఆలయంలోపాటు రాజగోపురం, కల్యాణ వేదిక, దేవతామూర్తుల విగ్రహాలను నూతన రంగులతో ముస్తాబు చేస్తున్నారు. ధ్వజస్తంభానికి మెరుగుపెట్టే పనులు వేగవంతంగా సాగుతున్నాయి. రాజగోపురం, ఆలయానికి రంగులను వేయటంతో కనువిందు చేస్తోంది. వాహనశాల, కార్యాలయాన్ని కూడా నిర్మిస్తున్నారు. రాత్రి వేళ ఆలయంలో నిద్రచేసే వారి కోసం ప్రత్యేక గదులను కూడా సమకూ రుస్తున్నారు. ఆలయ ముందు భాగంలో షెడ్‌ను ఏర్పాటు చేశారు. ఆలయం పక్కనే ఉన్న కోనేరు (చెరువు)కు సీసీ రోడ్డు నిర్మాణం చేసి అభివృద్ధి చేస్తున్నారు.



రంగులతో ముస్తాబైన వేణుగోపాలస్వామి ఆలయం

బ్రాయిలర్ ధరలు

అమరావతి (రూ.లలో)

బ్రాయిలర్‌బర్డ్	125, 134, 145
చికెన్ విత్ స్కిన్	240
చికెన్ స్కిన్‌లెస్	250

నెక్ కోడిగుడ్డు ధర (100)

విజయవాడ జోన్ రైతు ధర రూ. 480

ఐనంపూడిలో సుదర్శన హోమం

పమిడిముక్కల, ఫిబ్రవరి 2 (ఆంధ్రజ్యోతి) : ఐనంపూడిలో శ్రీరుక్మిణీ సత్యభామా సమేత వేణు గోపాలస్వామి ఆలయంలో సోమవారం నూతన విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమం సందర్భంగా జరుగుతున్న పూజా కార్యక్రమాల్లో భాగంగా ఆదివారం ఉదయం శ్రీవిష్వక్సేన ఆరాధన, పుణ్యాహం, సుదర్శనపూజ, జలాధివాసం, అధివాసాంగ హోమం, సుదర్శన హోమం నిర్వహిం చారు. సాయంత్రం గ్రామోత్సవం నిర్వహించగా ఐనం పూడి పరిసర గ్రామాల నుంచి భక్తులు పెద్దయెత్తున్న పాల్గొన్నారు.



సుదర్శన హోమంలో పాల్గొన్న భక్తులు

4న పెద్దశివాలయంలో సూర్యారాధన, చండీహోమం

గుడివాడ, ఫిబ్రవరి 2 (ఆంధ్రజ్యోతి) : స్థానిక బంటుమిల్లి రోడ్డులోని భీమేశ్వరస్వామి దేవస్థానంలో ఈ నెల 4న రథసప్తమి సందర్భంగా ఉదయం 6.30 నుంచి 10 గంటల వరకు సూర్య ఆరాధన, చండిహోమం నిర్వహిస్తున్నట్టు ఎన్ఆర్ఐ యెలిశెట్టి జగ న్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా మహా రుద్రాబిషేకం, నవగ్రహజపములు, సూర్య యంత్రార్చన పూర్ణాహు తి వేదఆశ్వీరచన కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. గౌరవ అతిథిలుగా స్థానిక ఎమ్మెల్యే వెనిగండ్ల రాము, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ ఛైర్మన్ రావి వెంకటేశ్వరరావు, ఎన్‌టీఆర్ స్టేడియం కమిటీ ఉపాధ్యక్షులు యలవర్తి శ్రీనివాసరావు, అర్బన్ బ్యాంకు మాజీ ఛైర్మన్ పిన్నమనేని బాబ్జీ, జనసేన ఇన్‌చార్జి బూరగడ్డ శ్రీకాంత్ తదితరులు హాజరవుతారని ఎన్ఆర్ఐ జగన్ పేర్కొన్నారు.

గురుకుల విద్యార్థినులకు చట్టాలపై అవగాహన

చల్లపల్లి, ఫిబ్రవరి 2 (ఆంధ్రజ్యోతి) : హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోవాడ ప్రశాంతి ఆధ్వర్యంలో చల్లపల్లి గురుకుల పాఠశాలలో విద్యార్థినులకు నేత్ర పరీక్షలు జరిపారు. ఫౌండేషన్ కృష్ణాజిల్లా గౌరవ అధ్యక్షులు, మోడరన్ ఐ కేర్ నేత్రవైద్యులు డాక్టర్ జి.భానుమూర్తి బాలికలకు నేత్ర పరీక్షలు నిర్వహించి దృష్టిలోపాలు ఉన్న వారిని గుర్తించి కళ్లజోళ్లు అవసరమని సూచించారు. మానవ హక్కు లు, బాలల హక్కులు, విద్యాహక్కులు, బాల్యవివాహాలు, గుడ్ టచ్, బ్యాడ్ టచ్, బాలకార్మిక నిర్మూలన తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ప్రిన్సిపాల్ పి.అరుణకుమారి, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, నేత్రవైద్యశాల సిబ్బంది పాల్గొన్నారు.

అధ్వానంగా రహదారులు

● నెలలు గడుస్తున్నా ప్రారంభం కాని పనులు ● అవస్థలు పడుతున్న వాహనదారులు, ప్రజలు

(కూచిపూడి - ఆంధ్రజ్యోతి): కారకంపాడు నుంచి కొండవరం పెదముత్తేవి వెళ్లే ఆర్ అండ్ బీ రోడ్డు మరమ్మతుల పేరిట జేసీబీలతో తవ్వేసి నెలలు గడుస్తున్నా నిర్మాణ పనులు మాత్రం ప్రారంభించక పోవటంతో వాహనదారులు, ప్రజలు అవస్థలు పడుతున్నారు. వీటితోపాటు పెదముత్తేవి నుంచి కొండవరం - మొవ్వ వెళ్లే రోడ్డు అస్తవ్యస్తంగా ఉండటంతో ప్రజలు పడరాని పాట్లు పడుతున్నారు. అయ్యంకి నుంచి మొవ్వ కోర్టు వరకు మరమ్మతులకు కోటి రూపాయల నిధులు మంజూరైనా పనులు నత్తనడకనగానే సాగుతున్నాయి. కూచిపూడి, బార్లపూడి వెళ్లే రహదారి పెద్ద పెద్ద గుంతలతో రహదారి పూర్తిగా ఛిద్రమైంది. ప్రజలు విరాళాలు సేకరించి పలు పర్యాయాలు గుంతలు పూడ్చారు. తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. అయ్యంకి నుంచి పెడసనగల్లు వెళ్లే



మరమ్మతుల పేరిట తవ్వేసిన కారకంపాడు - కొండవరం రహదారి



జీఎస్‌బీ మెటీరియల్‌కే పరిమితమైన మొవ్వ - కూచిపూడి రహదారి

రహదారి అస్తవ్యస్తంగా తయారయింది. మండల పరిధిలోని ప్రధాన రహదారులు కనీస మరమ్మతులకు నోచుకోకపోవటంతో ప్రజల అవస్థలు చెప్పనలవికాకుండా పోయాయి. రహదారి నిర్మాణాల సంగతి దేవుడెరుగు కనీస నిర్మాణాలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

రథసప్తమికి వేకనూరు, బందరులో ఏర్పాట్లు

అవనిగడ్డ రూరల్, ఫిబ్రవరి 2 (ఆంధ్రజ్యోతి) : వేకనూరు సూర్యనారాయణ స్వామి దేవాలయం ఈనెల 4వ తేదీన జరిగే రథసప్తమి వేడుకలకు ముస్తాబైంది. విగ్రహాలకు రంగులు వేశారు. మంగళవారం స్వామి వారికి విశేష అభిషేకాలు, నిజ రూప దర్శ నం, అనంతరం సూర్యనమస్కారాలు, సహస్రనామ పూజ, శాంతి కళ్యాణం నిర్వహించనున్నారు. ఉదయం 10 గంటల నుంచి అన్నసమారాధన నిర్వహిం చటానికి సన్నాహాలు చేశారు. ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త తుంగల వీరవసంతరావు - ఇందిరా దేవి దంపతుల ఆలయంలో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సూర్య నమస్కారాలు చేసే విధంగా ఏర్పాట్లు చేశారు. కాగా, వేకనూరు సూర్యనారాయణ స్వామి కళ్యాణ మహోత్సవం ఆదివారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. గుండాబత్తిన సత్యనారాయణ దంపతులు పీటల మీద ఆశీనులై స్వామివారి కల్యాణం జరిపించారు. ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త తుంగల వీరవసంతరావు - ఇందిరాదేవి ఆర్థిక సహకారంతో అన్నదానం నిర్వహించారు. **మచిలీపట్నం టౌన్** : రథసప్తమి సందర్భంగా మంగళవారం కన్యకా పరమేశ్వరీ దేవాలయంలో సూర్యభగవానుడికి ప్రత్యేక అర్చనలు నిర్వహించనున్నట్టు ఆలయ కమిటీ అధ్యక్షుడు మామిడి మురళీకృష్ణ, కార్యదర్శి మోటమర్రి బాబాప్రసాద్ తెలిపారు.

చెరువు పూడిక పనులు చేపట్టాలి

గుడివాడ రూరల్, ఫిబ్రవరి 2 (ఆంధ్రజ్యోతి): గుడివాడ రూరల్ మండలం మోటూరు గ్రామంలో పంచాయతీ కార్యాలయం వెనుక ఉన్న తాగునీటి చెరువులో తాగునీటి అవసరాల కోసం కార్యదర్శి జనార్ధనరావు నీటిని పెడుతుండగా, గ్రామస్థులు కొంతమంది పాలక వర్గ సభ్యులు ఆదివారం నీరు పెట్టవద్దని ఆపారు. చెరువులో ఉన్న గుర్రపు డెక్క, తూడు, నాచు తీయకుండా తాగునీటి అవసరాల కోసం నీటిని పెట్టినా ప్రయోజనం ఉండదని వెంకటేశ్వరరావు, వాసులు పేర్కొన్నారు. పంచాయతీ చెరువును పూర్తిగా ఎండగట్టి మట్టి తీసి చెరువుకు గట్లు వేయాలని కోరారు. ఉప సర్పంచ్ ఇమ్మడి నరసింహారావు ఉభయులు మాట్లాడుకుని పంచాయతీ చెరువు మరమ్మతులకు రూ. 10 లక్షలకు పైగా ఎస్టిమేట్ అవుతుందని, గ్రామంలో ఒక వ్యక్తి



చర్చలు జరుపుతున్న కార్యదర్శి, పంచాయతీ కార్యవర్గం, నాయకులు

ముందుకు వచ్చినట్లు తెలిపారు. తాగునీటి అవసరాల కోసం వేరే చెరువులోని నీటిని వాడుకోవాలని వారు తెలిపారు. కార్యదర్శి జనార్దన్ ఆధ్వర్యంలో చెరువు పూడిక తీత పనులు చేయటానికి ఒప్పుకున్నట్లు తెలిపారు.

అమ్మవారి పంచలోహ విగ్రహ ప్రతిష్ఠ

గుడ్లవల్లేరు, ఫిబ్రవరి 2 (ఆంధ్రజ్యోతి) : సిద్దేశ్వరస్వామి దేవస్థానంలో నూతనంగా నిర్మించిన సరస్వతీదేవి ఉపాలయంలో సరస్వతీ అమ్మవారి పంచ లోహ విగ్రహ ప్రతిష్ఠా మహోత్సవాలు ఆదివారం ప్రారంభమయ్యాయి. ఆదివారం గణపతిపూజ,గోపూజ,పుణ్యాహవాచనం,పచగవ్యప్రాశన,ఋత్వికవరణ,దీక్షాధారణ, అఖండస్థాపన, అంకురార్పణ, మండపారాధన, కలశస్థాపన, అగ్నిప్రతిష్ఠాపన, దీక్షాహోమాలు నిర్వహించారు. సోమవారం అమ్మవారి పంచలోహ విగ్రహ ప్రతిష్ఠ , శిఖర ప్రతిష్ఠలు ఉదయం 11.49 నిమిషాలకు నిర్వహించనున్నారు. కార్యక్రమాల్లో కొసరాజు వెంకటాద్రి(పెదబాబు), వల్లభనేని వెంకటరావు, వల్లభనేని బాబూరావు, వల్లభనేని వెంకట సుబ్బారావు చౌదరి, గుత్తికొండ సుభాష్ చంద్రబోస్, అడుసుమిల్లి వీరభద్రరావు, అన్నే ప్రసాదరావు, ఎం.కృష్ణ, సూరపనేని పరందామయ్య తదితరులు పాల్గొనగా జ్యోశ్యుల కార్తీకేయశర్మ బృందంచే పూజాది కార్యక్రమాలు నిర్వహించారు.



సరస్వతీదేవి విగ్రహ ప్రతిష్ఠా ఉత్సవాల్లో పూజాది కార్యక్రమాలు నిర్వహిస్తున్న భక్తులు

లక్షల డప్పులు, వేల గొంతుల పోస్టర్ ఆవిష్కరణ

● 7న చలో హైదరాబాద్

తోట్లవల్లూరు, ఫిబ్రవరి 2 (ఆంధ్రజ్యోతి) : ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు, పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఈ నెల 7వ తేదీన హైదరాబాద్‌లో లక్షల డప్పులు వేల గొంతులు కార్యక్రమం జరుగనుందని మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు ఇంటూరి భాను తెలిపారు. గరికపర్రులో ఆదివారం లక్షల డప్పులు వేల గొంతులు వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు, డప్పు కళాకారులు 7వ తేదీన హైదరాబాద్ తరలి రావాలని భాను కోరారు. ఈ కార్యక్రమంలో శీలం నాగరాజు, ఇంటూరు రాము, గుర్విందపల్లి రాజేష్, జుజ్జువరపు చరణ్, తలకటూరి వినయ్, విక్రమ సింహ, కుంపటి జాన్ పాల్గొన్నారు.

గుడ్లవల్లేరు, ఫిబ్రవరి 2 (ఆంధ్రజ్యోతి) : ఎస్సీ వర్గీకరణను కోరుతూ ఈనెల 7న హైదరాబాద్‌లో ఎమ్మార్పీఎస్ నిర్వహించనున్న లక్ష డప్పులు, వేల



గరికపర్రులో వాల్‌పోస్టర్లను ఆవిష్కరిస్తున్న ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు



గుడ్లవల్లేరులో సమావేశమైన ఎంఆర్‌పిఎస్ నాయకులు

గొంతుల కార్యక్రమం విజయవంతం చేయాలని మండల ఎమ్మార్పీఎస్ నాయకులు పిలుపు నిచ్చారు. ఈ మేరకు ఆదివారం గుడ్లవల్లేరులో మండల నాయకులు సమావేశమై ఛలో హైదరాబాద్ కార్యక్రమ కార్యాచరణపై చర్చించారు. అనంతరం పలువురు సీనియర్ నాయకులను సన్మానించారు. అనంతరం ప్రధాన కూడలి వరకూ బైక్ ర్యాలీ నిర్వహించి అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బుల్లా త్యాగరాజు (కింగ్), రాయళ్ల ప్రభాకరరావు, పరిసపోగు పోలయ్య, కొడాలి శ్రీకాంత్, జుజ్జువరపు సురేంద్ర, రవిబాబు, అర్జునరావు, దానియేలు, రాజు, సాయి తదితరులు పాల్గొన్నారు.

అందరికీ అనుకూలమైన కేంద్ర బడ్జెట్

● ఎమ్మెల్యే వర్ల కుమార్‌రాజా

పామర్రు, ఫిబ్రవరి 2 (ఆంధ్రజ్యోతి): కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్ రాష్ట్రంలోని అన్నివర్గాల ప్రయోజనాలు కాపాడేదిగా ఉందని ఎమ్మెల్యే వర్ల కుమార్‌రాజా అన్నారు. శనివారం కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్‌పై కుమార్‌రాజా తన అభిప్రాయాన్ని విలేకరులకు వెల్లడించారు. గ్రామీణ ప్రాంతా ప్రజల ఇంటింటికి నీటి కుళాయి ఇవ్వాలనే ప్రధాని నరేంద్రమోదీ సంకల్పం అభినందనీయమన్నారు. దానితోపాటు మనరాష్ట్రానికి నూతన బడ్జెట్ ద్వారా ఏడు విమానాశ్రయాలు రాబోతున్నాయని, కిసాన్ క్రెడిట్ కార్డుద్వారా రుణ పరిమితిని రూ. ఐదు లక్షలకు పెంచడంతోపాటు, వార్షికాదాయం రూ. 12లక్షల వరకు ఉంటే వారికి ఐటి నుంచి మినహాయింపు నివ్వాడం రైతులకు సామాన్య మధ్యతరగతి వర్గాలకు శుభపరిణామమన్నారు. మహిళలకు,పేద లకు, యువత, రైతుల సంక్షేమం కోసం ప్రాధాన్యత నివ్వడం హర్షణీయమన్నారు. రాబోయే ఐదేళ్ల కాలంలో ఏపీ అభివృద్ధికి అవసరమైన ఆరు కీలక రంగాలను కేంద్ర బడ్జెట్‌లో పొందుపరచడం పట్ల ప్రత్యేక దృష్టి సారించిన ప్రధాని మోదీకి, నిర్మాలాసీతారామన్‌కు కృతజ్ఞతలు తెలియజేశారు.

మత్స్యకారుడు సముద్రంలో గల్లంతు

మచిలీపట్నం టౌన్, ఫిబ్రవరి 2 (ఆంధ్రజ్యోతి) : సముద్రంలో చేపల వేటకు వెళ్లిన సత్రవపాలెంకు చెందిన మత్స్యకారుడు చింతా ఏడుకొండలు అలియాస్ సుబ్బారావు (61) గల్లం తయ్యాడు. శనివారం అర్ధరాత్రి 12 గంటల వరకు అందరితో కలసి కబుర్లు చెప్పి పడవ బోర్డుపై ఏడుకొండలు పడుకున్నాడు. ఆదివారం తెల్లవారుజామున ఏడుకొండలు కనిపించలేదు. తోటి మత్స్యకారులు సముద్రంలో తీవ్రంగా గాలించారు. ప్రయోజనం లేకపోవడంతో కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు.

రోడ్డుపక్కన చెత్త కుప్పలు .. వెదజల్లుతున్న దుర్గంధం

(పెదపారుపూడి - ఆంధ్రజ్యోతి) : మండలంలోని వెంట్రప్రగడ గ్రామంలోని విజయవాడ టూ గుడివాడ రహదారులు పక్కన చెత్తకుప్పలు దర్శనమిస్తున్నాయి. గ్రామస్థులు వెంట్రప్రగడ శివారు పులివర్తిగూడెంకు చెందిన వ్యక్తులు కొందరు చెత్త తెచ్చి రోడ్డు పక్కన పడవేస్తున్నారు. రోడ్డు వెంబడి ప్రయాణం చేసే వారు దుర్గంధంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు స్పందించి రహదారి వెంట చెత్త వేయకుండా చూడాలని గ్రామస్థులు కోరుతున్నారు.

రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరం



వైద్యసేవలందిస్తున్న సిద్ధార్థ మెడికల్ కళాశాల వైద్యులు

గుడివాడ, ఫిబ్రవరి 2 (ఆంధ్రజ్యోతి) : స్థానిక కోతిబొమ్మ సెంటర్‌లోని డాక్టర్ ప్రభావతి గార్డెన్స్‌లో రోటరీ క్లబ్ ఆఫ్ గుడి వాడ ఆధ్వర్యంలో కీర్తిశేషులు డాక్టర్ తిపిర్నేని లక్ష్మీపెరుమాళ్ళు ప్రభావతి, చలసాని రాయన్ చౌదరిల జ్ఞాపకార్థం చినఅవుటపల్లి, డా.పిన్నమనేని సిద్ధార్థ మెడికల్ కళాశాల ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత వైద్యశిబిరం ఏర్పాటు చేశారు. ఈ శిబిరంలో ఎముకల, సాధారణ వ్యాధులకు సంబంధించి విభాగాలకు చెందిన వైద్యులు సాయినాథ్, లావణ్యా, ధనుష్, మనస్విలు వైద్య సేవలందించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి జి.కిరణ్‌బాబు, పూర్వ అధ్యక్షులు సి.రామకృష్ణ, బి.శంకరరావు, సభ్యులు ఎ.మహదేవ దేశాయ్, ఎస్.ఉదయభాస్కర్‌రాజు తదితరులు పాల్గొన్నారు.



న్యాయాధికారి బి.శిరీషకు అమ్మవారి చిత్రపటాన్ని బహుకరిస్తున్న ఆలయ ఏవో కొండలరావు

కొండాలమ్మను దర్శించుకున్న న్యాయాధికారి

గుడ్లవల్లేరు, ఫిబ్రవరి 2 (ఆంధ్రజ్యోతి) : వేమవరం కొండాలమ్మ ఆలయంలో ఆదివారం 20 వేల మంది భక్తులు అమ్మవారిని దర్శించుకొన్నారని ఆలయ కార్యనిర్వహణాధికారి ఆకుల కొండలరావు తెలిపారు. అమ్మవారిని గన్నవరం జూనియర్ సివిల్ జడ్జి బి.శిరీష ప్రత్యేకంగా దర్శించుకున్నారు. వారికి ప్రత్యేక దర్శనం,పూజా,హారతి అనంతరం ఆలయ సంప్రదాయం ప్రకారం సత్కరించి అమ్మవారి చీర, చిత్రపటాలను కార్యనిర్వహణాధికారి ఆకుల కొండలరావు అందజేశారు.

ముమ్మరంగా మొక్కజొన్న సాగు!

● వరద అనంతరం అత్యధికంగా మొక్కజొన్నపై రైతుల దృష్టి ● గతంలో ఎన్నడూ లేనంతగా విత్తనాల ధర

(తోట్లవల్లూరు - ఆంధ్రజ్యోతి) : తోట్లవల్లూరు మండలంలోని లంకల్లో ఎన్నడూ లేనంత విస్తీర్ణంలో రైతులు మొక్కజొన్న సాగు చేపట్టారు. గతేడాది సెప్టెంబరులో కృష్ణానదికి భారీగా వరదలు సంభవించటంతో వాణిజ్య పంటలని మునిగిపోయి రైతులు తీవ్ర నష్టాలకు గురయ్యారు. దీంతో ప్రత్యామ్నాయ పంటలు వేసే క్రమంలో నవంబరులో చాలామంది రైతులు మొక్కజొన్న సాగు చేపట్టారు. అప్పటి నుంచి నేటి వరకు మొక్కజొన్న సాగును చేపడుతూనే ఉన్నారు. ఈ సాగు ఎంతగా పెరిగిందంటే ఎటు చూసినా మొక్కజొన్న తోటలే దర్శనమిస్తున్నాయి. సుమారు 4,500 ఎకరాల్లో లంకల్లో మొక్కజొన్న సాగుయినట్టు అధికారులు చెపుతున్నారు. నవంబరులో సాగుచేసిన తోటల్లో కండెలు రాగా ఇంకా చిన్న చిన్న తోటలు వందల ఎకరాల్లో ఉన్నాయి.

రూ.1000 నుంచి 2,500లకు పెరిగిన విత్తనాల రేటు : నాలుగు కేజీల మొక్కజొన్న విత్తనాల బ్యాగు గతంలో రూ. 1000 మాత్రమే ఉండేది. రైతుల నుంచి విపరీతమైన డిమాండ్ పెరగటంతో రూ. 2,500వ వరకు పెరిగింది. పేరున్న కంపెనీ విత్తనాలు రూ. 2,500 ధర ఉండగా కొన్ని కంపెనీల విత్తనాలు నాలుగు కేజీల బ్యాగు రూ. 1,400 నుంచి రూ. 2 వేల వరకు ఉందని రైతులు తెలిపారు.



తోట్లవల్లూరు లంకలో కండెలు వచ్చిన మొక్కజొన్న తోట



తోట్లవల్లూరు లంకలో మొక్కజొన్న మొక్కలు

యూరియాకు డిమాండ్ : మొక్కజొన్న తోటలకు యూరియా, కాంప్లెక్స్ అధికంగా వేయాల్సి ఉంది. దీంతో ఎరువులకు ఎన్నడూ లేనంత డిమాండ్ పెరిగింది. లోడు వస్తే ఒక్కరోజులోనే ఖాళీ అవుతున్నాయి. ముఖ్యంగా యూరియా దొరకటం లేదని రైతులు చెబుతున్నారు.



బ్రాయిలర్ ధరలు


అమరావతి	(రూ.లలో)
బ్రాయిలర్ బర్డ్	125, 134, 145
చికెన్ విత్ స్కిన్	240
చికెన్ స్కిన్‌లెస్	250

నెక్ కోడిగుడ్డు ధర (100)
విజయవాడ జోన్ రైతు ధర రూ.480


ఏడుకొండలు(ఫైల్)

మత్స్యకారుడు సముద్రంలో గల్లంతు

మచిలీపట్నం టౌన్, ఫిబ్రవరి 2 (ఆంధ్రజ్యోతి) : సముద్రంలో చేపల వేటకు వెళ్లిన సత్రవపాలెంకు చెందిన మత్స్యకారుడు చింతా ఏడుకొండలు అలియాస్ సుబ్బారావు (61) గల్లం తయ్యాడు. శనివా రం అర్ధరాత్రి 12 గంటల వరకు అందరితో కలసి కబుర్లు చెప్పి పడవ బోర్డుపై ఏడుకొండలు పడుకున్నాడు. ఆదివారం తెల్లవారుజామున ఏడుకొండలు కనిపించలేదు. తోటి మత్స్యకారులు సముద్రంలో తీవ్రంగా గాలించారు. ప్రయోజనం లేకపోవడంతో కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. మెరైన్ పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు.


మృతి చెందిన వేములపల్లి వెంకట పూర్ణచంద్రరావు


బైక్ అదుపుతప్పి మృతి చెందిన కోసూరు అభిరామ్

రోడ్డు ప్రమాదాల్లో ఇద్దరి దుర్మరణం

పెద్దకర్మకు వెళ్లి వస్తూ లారీ ఢీకొని వృద్ధుడి మృతి

చల్లపల్లి, ఫిబ్రవరి 2 (ఆంధ్రజ్యోతి) : మండల పరిధిలోని లక్ష్మీపురం సమీపంలో పలుగులగండి వద్ద (గుండేరు వంతెనపై) జాతీయ రహదారిపై ఆదివారం మధ్యాహ్నం ఘోర రోడ్డుప్రమాదం జరిగింది. బంధువుల ఇంట పెద్దకర్మకు వెళ్లివస్తున్న వృద్ధుడు రోడ్డు ప్రమాదంలో దుర్మరణం చెందాడు. రామానగరం గ్రామానికి చెందిన వేములపల్లి వెంకట పూర్ణచంద్రరావు (85) దాలిపర్రులోని బంధువుల ఇంటపెదకర్మ కార్యక్రమానికి వెళ్లివస్తున్నారు. టీవీఎస్ ఎక్స్ఎల్ వాహనంపై తిరిగి వస్తున్న ఆయన దాలిపర్రు రోడ్డులో నుంచి మలుపుతిరిగి జాతీయ రహదారి మీదకు చేరుకున్న సమయంలో బందరు వైపు నుంచీ వస్తున్న లారీ ఢీకొంది. వృద్ధుడి తలమీదుగా లారీ టైరు వెళ్లటంతో అక్కడికక్కడే మృతిచెందారు. మృతుని మేనల్లుడు సైతం మరో వాహనంపై దాలిపర్రు నుంచి వస్తూ ప్రమాద విషయమై బంధువులు, పోలీసులకు సమాచారం అందించారు. చల్లపల్లి ఎస్సై పిఎస్‌వి. సుబ్రహ్మణ్యం సిబ్బందితో కలిసి సంఘటనా ప్రదేశానికి వెళ్లి ప్రమాద కారణాలు తెలుసుకున్నారు. మృతదేహాన్ని శవపరీక్షకు అవనిగడ్డ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. మృతునికి భార్య, కుమారుడు ఉండగా, కుమారుడు అమెరికాలో నివసిస్తున్నారు. మృతుడి మేనల్లుడు బిసాయివరప్రసాద్ ఫిర్యాదు మేరకు చల్లపల్లి ఎస్సై కేసు దర్యాప్తు చేస్తున్నారు.

బైక్ అదుపుతప్పి ఒకరు..

అవనిగడ్డ, ఫిబ్రవరి 2 (ఆంధ్రజ్యోతి) : పులిగడ్డ వద్ద జాతీయ రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో అవనిగడ్డ రెండో వార్డుకి చెందిన కోసూరు అభిరామ్ (32) దుర్మరణం చెందాడు. మోపిదేవిలోని బ్రాందీషాపులో వాటా ఉండటంతో మధ్యాహ్నం భోజనం సమయంలో అవనిగడ్డ వస్తుండగా పులిగడ్డ సర్కిల్ సమీప ప్రాంతంలో వాహనం అదుపు తప్పి ప్రమాదానికి గురయ్యాడు. ఈ ఘటనలో అభిరామ్ అక్కడికక్కడే మృతి చెందాడు. పోస్టుమార్టం అనంతరం అభిరామ్ బంధువులకి అప్పగించారు. మృతి చెందిన అభిరామ్‌కు భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు. ఈ సంఘటనతో అవనిగడ్డలో విషాద ఛాయలు అలుముకున్నాయి. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.


చల్లపల్లిలో విఘ్నేశ్వరుడి ఊరేగింపు


తోటమూలలో ప్రతిష్ఠించిన సీతారాముల విగ్రహాలు, హోమం నిర్వహిస్తున్న రుత్విక్కులు

వైభవంగా విగ్రహ ప్రతిష్ఠా మహోత్సవాలు

వరసిద్ధి వినాయకస్వామి ప్రతిష్ఠ నేడు

చల్లపల్లి, ఫిబ్రవరి 2 (ఆంధ్రజ్యోతి) : స్థానిక నారాయణరావునగర్ కాలనీలో వరసిద్ధి వినాయక స్వామి దేవాలయ ప్రతిష్ఠా మహోత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. ఆదివారం ఉదయం విష్వక్సేన పూజ, పుణ్యాహవచనం, పంచగవ్య ప్రాసన, క్షీరాధివాసం, అధిహోమం, నిత్యహోమం, అనంతరం ప్రతిష్ఠామూర్తి గ్రామోత్సవం, రాత్రికి విష్వక్సేన ప్రార్థన, నిత్యహోమం, నవగ్రహ ఆరాధన, విశేష మహాశాంతి హోమం, ధాన్యాధివాసము, పుష్పాధివాసము, శయనాధివాసము తదితర పూజాకార్యక్రమాలు నల్లూరు దాశరధి శ్రీనివాస దీక్షితులు బ్రహ్మత్వంలో జరిగాయి. ఆలయ కమిటీ పెద్దల ఆధ్వర్యంలో ప్రతిష్ఠాపనకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. సోమవారం ఉదయం గం.11.45 లకు రేవతీ నక్షత్రయుక్త మేష లగ్న పుష్కరాంశమందు వరసిద్ధి వినాయక స్వామి ప్రతిష్ఠా మహోత్సవం జరుగుతుంది.

కోదండ రాముల విగ్రహ ప్రతిష్ఠ

పెడన, ఫిబ్రవరి 2 (ఆంధ్రజ్యోతి) : తోటమూలలో పునర్నిర్మించిన కోదండ రామాలయంలో ప్రతిష్ఠా మహోత్సవం వైభవంగా జరిగింది. ప్రత్యేక పూజలు, హోమాలు నిర్వహించారు. ఈశాన్య శివాచార్య శివశ్రీ ఐలూరి జయకిషోర్ శర్మ నేతృత్వంలో ఆలయంలో సీతారామలక్ష్మణ హనుమ విగ్రహాలను ప్రతిష్ఠించారు. పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. పెద్ద ఎత్తున అన్నసమారాధన నిర్వహించారు. కమిషనర్ మన్నం గోపాలరావు, కౌన్సిలర్ గరికముక్కు చంద్రబాబు, ఆలయ పునర్నిర్మాణ కమిటీ సభ్యులు, పెద్దలు పాల్గొన్నారు.

బల్లిపర్రు శివాలయంలో..

పెడన రూరల్, ఫిబ్రవరి 2 (ఆంధ్రజ్యోతి) : పాతబల్లిపర్రు శివాలయంలో ఉత్సవ మూర్తుల ప్రతిష్ఠా కార్యక్రమం ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే కాగిత కృష్ణప్రసాద్ పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయాల పరిరక్షణకు ప్రభుత్వం కట్టుబడిఉందన్నారు. సర్వేశ్వరుని ఆశీస్సులతో రాష్ట్రం మరింత అభివృద్ధి చెందాలని కోరుకున్నారు.పురాతన దేవాలయంలో ఉత్సవమూర్తుల ఏర్పాటు అభినందనీయం అన్నారు. స్వామి వారికి శాంతి కల్యాణం నిర్వహించారు. అన్నదానం జరిగింది. . శలపాటి ప్రసాద్, శీరం ప్రసాద్, భక్తులు పాల్గొన్నారు.


బల్లిపర్రు శివాలయంలో పూజలు చేస్తున్న ఎమ్మెల్యే కృష్ణప్రసాద్



చట్టాలపై అవగాహన కల్పిస్తున్న హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ ప్రతినిధులు

గురుకుల విద్యార్థినులకు చట్టాలపై అవగాహన

చల్లపల్లి, ఫిబ్రవరి 2 (ఆంధ్రజ్యోతి) : హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోవాడ ప్రశాంతి ఆధ్వర్యంలో చల్లపల్లి గురుకుల పాఠశాలలో విద్యార్థినులకు నేత్ర పరీక్షలు జరిపారు. ఫౌండేషన్ కృష్ణాజిల్లా గౌరవ అధ్యక్షులు, మోడరన్ ఐ కేర్ నేత్రవైద్యులు డాక్టర్ జి.భానుమూర్తి బాలికలకు నేత్ర పరీక్షలు నిర్వహించి దృష్టిలోపాలు ఉన్న వారిని గుర్తించి కళ్లజోళ్లు అవసరమని సూచించారు. మానవ హక్కు లు, బాలల హక్కులు, విద్యాహక్కులు, బాల్యవివాహాలు, గుడ్ టచ్, బ్యాడ్ టచ్, బాలకార్మిక నిర్మూలన తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ప్రిన్సిపాల్ పి.అరుణకుమారి, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, నేత్రవైద్యశాల సిబ్బంది పాల్గొన్నారు.

సెంట్రల్ జోన్ వాలీబాల్ పోటీలకు విజయా అకాడమీ విద్యార్థినులు



చల్లపల్లి, ఫిబ్రవరి 2 (ఆంధ్రజ్యోతి) : చల్లపల్లి శ్రీ విజయా అకాడమీ విద్యార్థినిలు వాలీబాల్ జూనియర్స్ విభాగంలో విజయం సాధించి సెంట్రల్ జోన్ పోటీలకు ఎంపికయ్యారు. లింగారెడ్డిపాలెం జడ్పీహైస్కూల్‌లో కృష్ణాజిల్లా సెకండరీ స్కూల్స్ గేమ్స్ అండ్ స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బాలికలకు కబడ్డీ, వాలీబాల్, త్రోబాల్, బాల్‌బ్యాడ్మింటన్, షటిల్ పోటీలు జరుగ్గా, విజయా అకాడమీ విద్యార్థినిలు పోటీల్లో పాల్గొన్నారు. వాలీబాల్‌లో ప్రతిభ కనబరిచిన విద్యార్థినిలను, శిక్షణ ఇచ్చిన పీఈటీలు టి.అర్జునరావు, ఎం.కోటయ్యలను ప్రిన్సిపాల్ నాగళ్ల భీమారావు అభినందించారు.

బ్రహ్మోత్సవాలకు హంసలదీవి ముస్తాబు


రంగులతో ముస్తాబైన వేణుగోపాలస్వామి ఆలయం

కోడూరు, ఫిబ్రవరి 2 (ఆంధ్రజ్యోతి) : హంసలదీవి రుక్మిణీ సత్యభామ సమేత వేణుగోపాలస్వామి ఆలయాన్ని బ్రహ్మోత్సవాలకు సర్వాంగ సుందరంగా ముస్తాబు చేస్తున్నారు. దేవదాయశాఖ ఆధీనంలో ఉన్న హంసలదీవి క్షేత్రాన్ని గతేడాది కర్నాటకలోని శృంగేరి పీఠం దత్తత తీసుకుంది. శృంగేరీ పఠం తరఫున తిరుమల తిరుపతి వేద పాఠశాల ప్రిన్సిపాల్ కుప్పా సుబ్రహ్మణ్యం అవధాని ప్రస్తుతం ఆలయ ధర్మాధికారిగా బాధ్యతలు తీసుకొని అభివృద్ధి పనులు నిర్వహిస్తున్నారు. ఈనెల 10వ తేదీ నుంచి ఆలయంలో స్వామివార్ల బ్రహ్మోత్సవాలు జరగనుండగా, అందుకు సంబంధించిన ఏర్పాట్లను చేస్తున్నారు. ఆలయంలో పాటు రాజగోపురం, కల్యాణ వేదిక, దేవతా మూర్తుల విగ్రహాలను నూతన రంగులతో ముస్తాబు చేస్తున్నారు. ధ్వజస్తంభానికి మెరుగుపెట్టే పనులు వేగవంతంగా సాగుతున్నాయి. రాజగోపురం, ఆలయానికి రంగులను వేయటంతో కనువిందు చేస్తోంది. వాహనశాల, కార్యాలయాన్ని కూడా నిర్మిస్తున్నారు. రాత్రి వేళ ఆలయంలో నిద్ర చేసే వారి కోసం ప్రత్యేక గదులను కూడా సమకూ రుస్తున్నారు. ఆలయ ముందు భాగంలో షెడ్‌ను ఏర్పాటు చేశారు. ఆలయం పక్కనే ఉన్న కోనేరు (చెరువు)కు సీసీ రోడ్డు నిర్మాణం చేసి అభివృద్ధి చేస్తున్నారు.

రథసప్తమికి వేకనూరు, బందరులో ఏర్పాట్లు

అవనిగడ్డ రూరల్, ఫిబ్రవరి 2 (ఆంధ్రజ్యోతి) : వేకనూరు సూర్యనారాయణ స్వామి దేవాలయం ఈనెల 4వ తేదీన జరిగే రథసప్తమి వేడుకలకు ముస్తాబైంది. విగ్రహాలకు రంగులు వేశారు. మంగళవారం స్వామి వారికి విశేష అభిషేకాలు, నిజ రూప దర్శనం, అనంతరం సూర్యనమస్కారాలు, సహస్రనామ పూజ, శాంతి కళ్యాణం నిర్వహించనున్నారు. ఉదయం 10 గంటల నుంచి అన్నసమారాధన నిర్వహిం చటానికి సన్నాహాలు చేశారు. ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త తుంగల వీరవసంతరావు - ఇందిరా దేవి దంపతుల ఆలయంలో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సూర్య నమస్కారాలు చేసే విధంగా ఏర్పాట్లు చేశారు. కాగా, వేకనూరు సూర్యనారాయణ స్వామి కళ్యాణ మహోత్సవం ఆదివారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. గుండాబత్తిన సత్యనారాయణ దంపతులు పీటల మీద ఆశీనులై స్వామివారి కల్యాణం జరిపించారు. ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త తుంగల వీరవసంతరావు - ఇందిరాదేవి ఆర్థిక సహకారంతో అన్నదానం నిర్వహించారు. **మచిలీపట్నం టౌన్** : రథసప్తమి సందర్భంగా మంగళవారం కన్యకా పరమేశ్వరీ దేవాలయంలో సూర్యభగవానుడికి ప్రత్యేక అర్చనలు నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ అధ్యక్షుడు మామిడి మురళీకృష్ణ, కార్యదర్శి మోటమర్రి బాబాప్రసాద్ తెలిపారు.





మాస్టర్ అథ్లెట్ జగదీష్‌కుమార్ ప్రతిభ

నాగాయలంక, ఫిబ్రవరి 2 (ఆంధ్రజ్యోతి) : కేరళ లో జరిగిన ఆరో నేషనల్ మాస్టర్స్ అథ్లెటిక్ చాంపియన్ షిప్ పోటీల్లో టి.కొత్తపాలెం శివారు మరియపురం గ్రామానికి చెందిన తూము జగదీష్ కుమార్ (70+) తృతీయ స్థానం సాధించిట్లు జడ్పీ పాఠశాల పీడీ గాజుల లక్ష్మీ ప్రసాద్ తెలిపారు. గతంలో జాతీయ స్థాయిలో విశాఖ, హైదరాబాద్‌లలో జరిగిన అథ్లెట్ పోటీలో కూడా తూము జగదీష్ కుమార్ విజేతగా నిలిచాడని తెలిపారు. మండలానికి చెందిన పలువురు జగదీష్ కుమార్‌ను అభినందించారు.


ఎమ్మెల్యే కాగితకు వినతి పత్రం అందజేస్తున్న కమిటీ సభ్యులు

శ్మశానవాటికను అభివృద్ధి చేయాలి

పెడన, ఫిబ్రవరి 2 (ఆంధ్రజ్యోతి) : ఐదో వార్డులోని హిందూ శ్మశాన వాటికను అభివృద్ధి చేయాలని కోరుతూ అభివృద్ధి కమిటీ సభ్యులు రాష్ట్ర బీసీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బొడ్డు వేణుగోపాలరావు ఆధ్వర్యంలో ఆదివారం ఎమ్మెల్యే కాగిత కృష్ణప్రసాద్‌కు వినతిపత్రం సమర్పించారు. శ్మశాన వాటిక దశాబ్దాలుగా అభివృద్ధికి నోచుకోకపోవడంతో అంత్యక్రియల నిర్వహణ కష్టసాధ్యంగా మారిందన్నారు. ఎమ్మెల్యే మునిసిపల్ కమిషనర్ గోపాలరావుకు ఫోన్ చేసి శ్మశాన వాటికలో చెత్తా చెదారాన్ని తొలగించాలని ఆదేశించారు. బళ్ల ప్రసాద్, కట్టా మూర్తి, వాసా సాంబశివరావు, వీణం శ్రీనివాస్, గోరు రాజు, కమ్మగంటి బాబు, తమ్మా బీమయ్య, గుల్లంకి మాధవ ఉన్నారు.

బొర్రపోతుపాలెంలో ఐదున్నర అడుగుల సొరకాయ



మచిలీపట్నం టౌన్, ఫిబ్రవరి 2 (ఆంధ్రజ్యోతి) : బందరు మండలం బొర్రపోతుపాలెం గ్రామంలో చండిక రాధిక పెరటిలో పెంచిన సొరపాదుకు ఐదున్నర ఐదుగుల సొరకాయ కాసింది. సాధారణంగా రెండు అడుగులకు మించి ఉండని సొరకాయలు ఉండవు. ఐతే మనిషి పొడవున పెరిగిన సొరకాయ అందరినీ అబ్బుర పరుస్తోంది.


మొక్కలు నాటుతున్న టీడీపీ, జనసేన నేతలు

హరితహారం కార్యక్రమంలో భాగస్వాములు కండి

కోడూరు, ఫిబ్రవరి 2 (ఆంధ్రజ్యోతి) : హరిత హారం కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని గ్రామ సర్పంచ్ వెన్నా షైని కోరారు. కోడూరు - అవనిగడ్డ ప్రధాన రహదారి వెంబడి ఆదివారం మొక్కలను నాటారు. గ్రామపంచాయతీ కార్యదర్శి బండే శేషగిరిరావు, వివిధ పార్టీలకు చెందిన రాజకీయ నాయకులు, సామాజిక సేవా కార్యకర్తలు పాల్గొన్నారు.

కిసాన్ సంఘ్ జిల్లా అధ్యక్షుడిగా ఆళ్ల దుర్గామల్లేశ్వరరావు

మచిలీపట్నం టౌన్, ఫిబ్రవరి 2 (ఆంధ్రజ్యోతి) : కిసాన్‌సంఘ్ జిల్లా అధ్యక్షుడుగా ఆళ్ళ దుర్గామల్లేశ్వరరావు ఎన్నికయ్యారు. శక్తిపీఠం దగ్గరలోని కిసాన్ సంఘ్ కార్యాలయంలో మేడసాని విజయభాస్కర్ ఆధ్వర్యంలో ఎన్నికలు జరిగాయి.అధ్యక్షుడుగా దుర్గామల్లేశ్వరరావు, కార్యదర్శిగా కట్టా ప్రసాద్, సహాయ కార్యదర్శిగా గూడవల్లి కన్నెవెంకట కాశీ, ఉపాధ్యక్షుడిగా ఈడే రాంబాబు, కార్యదర్శిగా కాగిత పాండురంగారావు, కార్యవర్గ సభ్యులుగా కాసాని అమలేశ్వరరావు, కెబివి రంగారావు, పుట్టి అమలేశ్వరరావు, కుంభం వెంకటేశ్వరరావు ఎన్నికయ్యారు.



ఉచిత కుట్టుశిక్షణ కేంద్రం ప్రారంభం

మచిలీపట్నం టౌన్, ఫిబ్రవరి 2 (ఆంధ్రజ్యోతి) : రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత కుట్టు మిషన్ కేంద్రాన్ని ఆదివారం బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పంతం వెంకట గజేంద్రరావు ప్రారంభించారు. నల్లగోపుల అమ్మాజీ ఆధ్వర్యంలో శిక్షణా కేంద్రాన్ని నిర్వహిస్తున్నారు. రోటరీ క్లబ్ జాయింట్ గవర్నర్ జ్యోతి, న్యాయవాది అజ్మతున్నీసా, రోటరీ క్లబ్ అధ్యక్షుడు లింగం మోజెస్, కార్యదర్శి అనుపమము ఖర్జి తదితరులు పాల్గొన్నారు.

పేకాటరాయుళ్ల అరెస్టు

కోడూరు, ఫిబ్రవరి 2 (ఆంధ్రజ్యోతి): ఎస్సై చాణిక్య సిబ్బందితో జరుగువానిపాలెంలో పేకాట శిబిరంపై ఆదివారం తెల్లవారుజామున దాడి చేశారు. ఐదుగురు పేకాటరాయుళ్లను అరెస్టు చేసి, ఐదు ద్విచక్ర వాహనాలను అదుపులోకి తీసుకున్నారు. నిందితుల వద్ద రూ.27,260 స్వాధీనం చేసుకుని వారిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.